

బుచ్చిరాజుపాలెంలో మూడిళ్లలో చోరీ

-7లో

- 15 తులాల బంగారం, రూ.7 లక్షల నగదు అపహరణ

బుచ్చిరాజుపాలెం గవరవీధిలోని మూడు ఇళ్లలో శుక్రవారం రాత్రి దొంగలు చొరబడి భారీగా బంగారం, నగదు అపహరించుకుపోయారు.



ఓ ఇంట్లో బీరువాను విరగ్గొట్టిన దొంగలు

పిల్లల్లో ఫోన్ అడిక్షన్

మారం చేయకుండా అన్నం తింటారనో, అల్లరి చేయకుండా ఉంటారనో... పిల్లల చేతికి సెల్ ఫోన్ ఇస్తున్న తల్లిదండ్రులు

- అది చాలా ప్రమాదమంటున్న వైద్యులు
- భవిష్యత్తులో శారీరక, మానసికపరమైన సమస్యలు తలెత్తే అవకాశం
- దెబ్బతింటున్న కంటి చూపు
- వెన్ను సంబంధిత సమస్యలు, ఒబెసిటీ...

ఫోన్ వ్యసనం నుంచి బయటపడేలా చూడాల్సిన బాధ్యత పెద్దలదేనంటున్న నిపుణులు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"మా అబ్బాయికి ఫోన్ ఇవ్వనిదే నోట్లో ముద్ద కూడా పెట్టకోవడం లేదు. ఫోన్ మానిపించడం ఎలాగో అర్థం కావడం లేదు. ఈ అలవాటు వ్యసనంగా మారిపోతోందేమోనని భయంగా ఉంది. ఏం చేయాలో అర్థం కావడం లేదు"...

ఇదీ చాలామంది పిల్లల తల్లిదండ్రులు చెప్పేమాట.

...అయితే అందుకు తల్లిదండ్రులే కారణమంటున్నారు వైద్యులు. అన్నం తింటారనో, తమ పనులకు అడ్డురారనే కారణంతోనో పిల్లలకు పెద్దలే సెల్‌ఫోన్ అలవాటు చేస్తున్నారంటున్నారు. అది మంచిది కాదని, అదే కొనసాగితే భవిష్యత్తులో అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. అందులో నుంచి పిల్లలను బయటకు తీసుకువచ్చే మార్గాలను సూచిస్తున్నారు. పిల్లల్లో ఫోన్ వినియోగం పెరుగుతున్న తీరు, దానివల్ల కలిగే ఇబ్బందులపై అందిస్తున్న కథనం...



తల్లిదండ్రులను చూసే...

తల్లిదండ్రులు గంటల తరబడి ఫోన్ పట్టుకుని చూస్తున్నప్పుడు పిల్లలు పక్కనే ఉండి చూస్తుంటారు. అలా నెమ్మదిగా ఫోన్‌కు అలవాటు పడుతుంటారు. అలాగే చిన్న పిల్లలు ఏదైనా తినేందుకు మారాం చేసినప్పుడు తల్లిదండ్రులు వారిని సంతృప్తి పరిచేందుకు అడగకపోయినా ఫోన్ ఇస్తుంటారు. సెల్‌ఫోన్ అలవాటుకు అక్కడే బీజం పడుతోంది. ఇదే పనిని ప్రతిరోజూ చేస్తుండడంతో అది క్రమంగా వ్యసనంగా మారుతోంది. కథలు చెబుతూనో, ఏవైనా బొమ్మలు చూపిస్తూనో...అటూఇటూ తిప్పి తినిపించే ఓపిక, సమయం తల్లిదండ్రులకు లేక సెల్‌ఫోన్‌ను ఇస్తున్నారు.

మెదడుపై ప్రభావం

సెల్‌ఫోన్ చూడడం అలవాటుగా మారితే భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ఆహారం తిన్నంత వరకే సెల్‌ఫోన్ చూస్తే పర్వాలేదు. కానీ, పిల్లలు మారాం చేస్తున్నారని, వారి వల్ల పనులకు ఆటంకం కలగకూడదని చెప్పి తల్లిదండ్రులు గంటల తరబడి వారి వద్ద ఫోన్లు వదిలేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదమని చెబుతున్నారు. ఏడాది వయసు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఫోన్లు ఇస్తున్న తల్లిదండ్రులు దానికి చెబుతున్న ఏకైక కారణం...పిల్లాడు చెప్పినట్టు వినడం లేదని, తినడం లేదని...కానీ, వాటికి పరిష్కారం ఫోన్ ఇవ్వడం కాదని, దానివల్ల పిల్లలు

... మిగతా 6వ పేజీలో

హౌసింగ్‌కు ఇసుక కొరత

నగర శివారుల్లో పేదల ఇళ్ల నిర్మాణానికి రోజుకు 750 టన్నులు అవసరం

- ప్రస్తుతం 250 నుంచి 300 టన్నులు సరఫరా
- శ్రీకాకుళం జిల్లాలో పూర్తిగా ఒక రీచ్ కేటాయించాలని కోరుతున్న అధికారులు
- 65 లేఅవుట్లలో మంజూరైన ఇళ్లు 1,30,598
- పూర్తయినవి 25,086, అసలు ప్రారంభం కానివి 6,338...
- మిగిలినవి వేర్వేరు దశల్లో...
- వచ్చే నెలాఖరుకల్లా తొమ్మిది వేల ఇళ్లు పూర్తిచేయాలని ప్రభుత్వ ఆదేశాలు



విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): **పేదల కోసం నగర శివారుల్లో అరవై ఐదుకుపైగా లేఅవుట్‌లలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఏర్పడింది. రోజుకు కనీసం 750 టన్నులు అవసరమవుతుందని అధికారులు అంచనా వేయగా, 250 నుంచి 300 టన్నులు మాత్రమే సరఫరా అవుతోంది. శ్రీకాకుళం జిల్లా నుంచి పూర్తిస్థాయిలో ఇసుక సరఫరా కాకపోవడంతో ఏం చేయాలో అర్థంకాక గృహ నిర్మాణ సంస్థ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.**

వచ్చే నెలాఖరుకల్లా తొమ్మిది వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. అందుకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు జరగాలంటే మెటీరియల్ కొరత ఉండకూడదు. సిమెంట్ ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఇనుము కొనుగోలుకు టెండర్లు పూర్తి కావడంతో త్వరలో సరఫరా ప్రారంభమవుతుంది. ఇక నిర్మాణాలకు ప్రధాన ముడిసరకు ఇసుక. ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది మార్చిలో నిలిచిన ఇళ్ల నిర్మాణాలను కొత్త ప్రభుత్వం వచ్చిన మూడు నెలల తరువాత తిరిగి ప్రారంభించారు. ఎన్నికల సమయంలో లేఅవుట్‌లలో ఉన్న ఇసుక మాయమైంది. దీంతో పనులు ప్రారంభానికి సరిపడా ఇసుక లేదు. శ్రీకాకుళం జిల్లా అధికారులతో విశాఖ కలెక్టర్ హరేందిర్ ప్రసాద్ మాట్లాడిన తరువాత నాగావళి నదిలో 'కఖాండ్యం' వద్ద డీసిల్ట్ పాయింట్ (నదిలో ఇసుక మేట తొలగింపు) నుంచి ఇసుక సరఫరాకు నిర్ణయించారు. విశాఖ జిల్లాలో 65 లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కావాలంటే రోజుకు 750 టన్నుల ఇసుక అవసరం. అయితే ప్రస్తుతం రోజుకు 10 లారీలు (250 నుంచి 300 టన్నులు వరకు)

... మిగతా 6వ పేజీలో

3 ఇసుక యార్డులు

- నిర్వహణ బాధ్యత టెండర్ల ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పగింత
- గాజువాకలో టన్ను రూ.1000, ముడసర్లోవ, భీమిలిల్లో రూ.700
- లోడింగ్‌కు టన్నుకు రూ.30 వసూలు
- యార్డు నుంచి రవాణా చార్జీలు వినియోగదారులే భరించాలి
- 20 టన్నుల కొనుగోలు వరకూ అనుమతి

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నగరంలో నిర్మాణ అవసరాల నిమిత్తం ఇసుక సరఫరా చేసేందుకు మూడు (గాజువాకకు సంబంధించి బీహెచ్‌పీవీ సమీపంలో, ముడసర్లోవ, భీమిలి) చోట్ల స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేయాలని అధికారులు నిర్ణయించారు. గాజువాక పాయింట్‌లో టన్ను ఇసుక రూ.1000, మిగిలిన రెండుచోట్ల టన్ను రూ.700కు విక్రయించనున్నారు. అయితే లోడింగ్‌కు టన్నుకు అదనంగా రూ.30 వసూలు చేస్తారు. యార్డు నుంచి ఇసుకను వినియోగదారుడు సొంత ఖర్చుతో తీసుకువెళ్లాల్సి ఉంటుంది.

జిల్లాలో రీచ్‌లు లేనందున శ్రీకాకుళం, రాజమండ్రిల నుంచి ఇసుక తీసుకువచ్చి నగరంలో నిర్మాణదారులకు సరఫరా చేసేందుకు అధికార యంత్రాంగం ప్రైవేటు వ్యక్తులు/సంస్థల నుంచి

... మిగతా 6వ పేజీలో

15,287

ఇదీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితాలోని ఓటర్ల సంఖ్య

- పురుషులు 9,638, మహిళలు 5,647 మంది
- వచ్చే నెల తొమ్మిదో తేదీ వరకూ అభ్యంతరాల స్వీకరణ ఓటరుగా నమోదుకూ అవకాశం
- వచ్చే నెల 30న తుది ఓటర్ల జాబితా

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితా శనివారం విడుదల చేశారు. ఆరు జిల్లాల పరిధిలో 15,287 మంది ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో 9,638 మంది పురుషులు, 5,647 మంది మహిళలు ఉన్నారు. ఓటు నమోదుకు 17,404 దరఖాస్తులు రాగా 2,117 తిరస్కరించి, 15,287 మందితో ముసాయిదా జాబితా రూపొందించారు. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 3,906 మంది టీచర్లు ఓటర్లుగా నమోదయ్యారు. మహిళా ఉపాధ్యాయ ఓటర్ల వివరాలు పరిశీలిస్తే విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 1,421 మంది ఉండగా, అతి తక్కువగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 527 మంది ఉన్నారు. కాగా ముసాయిదా ఓటర్ల జాబితాపై శనివారం నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, విశాఖపట్నం కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర్ ప్రసాద్ తెలిపారు. వచ్చే నెల తొమ్మిదో తేదీ వరకు అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో అయితే 'సీఈవో ఆంధ్రా.ఎన్ఐసీ.ఇన్'కు

... మిగతా 6వ పేజీలో

ముసాయిదా ఓటర్ల జాబితా

జిల్లా	పురుషులు	మహిళలు	మొత్తం ఓటర్లు
శ్రీకాకుళం	2,725	1,181	3,906
విజయనగరం	2,164	1,261	3,425
పార్వతీపురం మన్యం	1,267	595	1,862
విశాఖపట్నం	1,426	1,421	2,847
అనకాపల్లి	1,225	664	1,889
అల్లూరి	831	527	1,358
మొత్తం	9,638	5,647	15,287

29న ప్రధాని రాక ఖరారు



- ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో బహిరంగ సభ
- విమానాశ్రయం నుంచి రోడ్‌షో
- ఇక్కడ నుంచే వర్చువల్‌గా ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 29న విశాఖపట్నం వస్తున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు విమానాశ్రయంలోని ఐఎన్ఎస్ డేగాలో దిగి రోడ్ షో చేసుకుంటూ మద్దిలపాలెంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి చేరుకుంటారు. అక్కడ నుంచే అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రధాని పర్యటన, బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు కలెక్టర్ హరేంధిర్ ప్రసాద్ ఆదివారం ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధాని పర్యటన పూర్తి షెడ్యూల్ ఇంకా రావలసి ఉంది.



ఏయూ గ్రౌండ్స్‌లో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై చర్చిస్తున్న బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ మల్లికార్జున, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్

సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లు ఏయూ మైదానంలో శనివారం సాయంత్రం మొదలయ్యాయి. వీటిని పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడానికి అమరావతి నుంచి బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ మల్లికార్జున వచ్చారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్‌లకు పలు సూచనలు చేశారు. వేదిక, సభా ప్రాంగణం, సీటింగ్ తదితర అంశాలపై చర్చించారు.

భూ విలువల పెంపుపై కసరత్తు

- పూర్తయిన సర్వే
- ప్రభుత్వం కోరిన వెంటనే ప్రతిపాదనలు
- నగరంలో 20 శాతం, శివార్లలో 30 నుంచి 40 శాతం పెరిగే అవకాశం
- జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన గల కమిటీలో చర్చించి రేటు నిర్ణయం



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో భూముల మార్కెట్ విలువ పెంపుపై కసరత్తు పూర్తయ్యింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ప్రతిపాదనలు పంపడానికి రిజిస్ట్రేషన్ల శాఖ ఏర్పాట్లు చేసింది. ఏటా ఆగస్టు నెలలో భూముల విలువలు సవరించడం ఆనవాయితీగా వస్తోంది. వ్యవసాయ భూములన్నీ వెంచర్లుగా మారుతున్నందున భూముల విలువలు పెరగడం తప్ప తగ్గించిన దాఖలాలు లేవు. విశాఖపట్నం వరకూ తీసుకుంటే భూముల ధరలు, ప్లాట్ల ధరలు భారీగా పెరిగిపోయాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని రేట్లు ఇక్కడే ఉన్నాయి. మార్కెట్ లేకపోయినా రియల్టర్లు రేట్లు తగ్గించడం లేదు. ప్రస్తుతం అయితే గత రెండేళ్లుగా మార్కెట్ డౌన్‌లో ఉంది. విశాఖ జిల్లాకు ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యం ఇవ్వగా ఇప్పటివరకు ప్రోరేటా ప్రకారం (అక్టోబరు వరకు) 50 శాతమే వచ్చింది. ఇది గత ఏడాదితో పోలిస్తే ఐదు శాతం తక్కువ. ఈ నేపథ్యంలో అధికారులు లక్ష్యం రూ.400 కోట్లు వరకూ తగ్గించాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితికి ఈ లెక్కలే అద్దం పడుతున్నాయి. అయినా సరే నగర శివార్లలో ఇటీవల భారీగా అసైన్డ్ భూములు చేతులు మారడంతో కొత్త లేఅవుట్లకు అవకాశం ఏర్పడింది. ఇప్పుడు ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ఆలోచనలో ఉంది. దాంతో మార్కెట్ విలువలు సమీక్షించి ఎంత వరకు పెంచవచ్చునో సూచించాలని అధికారులను కోరింది. దీంతో రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు జీవీఎంసీ, రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే చేశారు. ప్రస్తుతం ధర ఎంత ఉంది?, ఆయా ప్రాంతాలలో ఎంత రేటు పలుకుతున్నదీ వివరాలు సేకరించారు. వారి సర్వే ప్రకారం నగరంలో భూములు లేకపోవడం వల్ల పెద్దగా లావాదేవీలు లేవు. ధరలు స్థిరంగా

... మిగతా 6వ పేజీలో

ప్రచారం లేని గిరిజన స్వాభిమాన ఉత్సవం



- 6లో

సాగరతీరంలో జరిగిన గిరిజన స్వాభిమాన ఉత్సవంలో భాగంగా థింసా నృత్యం చేస్తున్న గిరిజనులు

- హాజరుకాని గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సంధ్యారాణి
- మీడియాకు సమచారం ఇవ్వని ఏపీటీఆర్ఐ

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాలకు విశాఖపట్నంలో ప్రచారం కరవైంది. వీటిని ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకూ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఉత్సవాల నిర్వహణను రుషికొండలో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ (ఏపీటీఆర్ఐ) భుజాన వేసుకొంది. ఆర్కే బీచ్‌లో శనివారం కార్యక్రమాలు ఏర్పాటుచేసింది. దీనికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వస్తారని కరపత్రం విడుదల చేశారు. రాష్ట్ర గిరిజన శాఖ కమిషనర్ కె.కన్నబాబు, డైరెక్టర్ ఎస్.భార్గవి వస్తారని అందులో పేర్కొన్నారు. బీచ్‌లో వివిధ చేతివృత్తులతో స్టాళ్లు పెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇవన్నీ చూస్తే నిధులు కేంద్రం నుంచి భారీగానే వచ్చినట్టుగా అర్థమవుతోంది. అయితే ఈ స్వాభిమాన ఉత్సవంపై ఎటువంటి ప్రచారం

... మిగతా 6వ పేజీలో

26న డైట్ కళాశాలలో జిల్లాస్థాయి బాలోత్సవం

భీమునిపట్నం,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి బాలోత్సవం పోటీలు ఈనెల 26న డైట్ కళాశాలలో నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జ్యోతికుమారి తెలిపారు. శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి జట్టుకు వాద్య కళాకారులతో కలిపి 16 మందికి మించకుండా తప్పెటగుళ్లు, కర్ర సాము, చెంచుల వేట, థింసా, జాలారి, బంజారా కళారూపాలతో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారు 29న రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందన్నారు. పోటీలకు 8,9,10 తరగతులతో పాటు ఇంటర్ విద్యార్థులు అర్హులని చెప్పారు. పూర్తి వివరాలకు 9052423757 సెల్ నంబరును సంప్రతించాలని సూచించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

భీమునిపట్నం (రూరల్), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివీస్ కర్మాగారం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 80 మంది విద్యార్థులకు పోలిపల్లి పీహెచ్‌సీ వైద్యుడు తిరుపతిస్వామి పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు పలు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంతి, రవి, జనార్దన్, లావణ్య, దివీస్ ప్రతినిధులు సురేశ్, శ్రీనివాస్, నరసింహ, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

'అత్యాచార నిందితులను శిక్షించాలి'

భీమునిపట్నం,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నగరంలో న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు, చిన్నారులకు రక్షణ కరువైందన్నారు.బాలికలు, యువతులు, మహిళలు రోడ్డెక్కడానికి భయపడుతున్నారని చెప్పారు. మహిళల రక్షణ చట్టాలను కఠినతరం చేయాలని కోరారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కేవీపీఎస్, దళిత నాయకులు పాల్గొన్నారు.

రిలే దీక్షలు విరమణ

భీమునిపట్నం,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇవ్వడంతో గత పది రోజులుగా జోనల్ కార్యాలయం వద్ద చేపడుతున్న రిలే దీక్షలను మత్స్యకారులు శనివారం విరమించారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకుడు గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి నుంచి విశాఖ వరకూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఈమేరకు ఆయనతో సమావేశమైనట్టు తెలిపారు.

అక్రమ క్వారీ నిర్వహణపై కేసు నమోదు

భీమునిపట్నం,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోమన్నపాలెం ఎస్సీ కాలనీ పరిసరాల్లో క్వారీ అక్రమంగా నిర్వహిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సుధాకర్ తెలిపిన వివరాలు ప్రకారం.. రుషికొండ శాటిలైట్ టౌన్‌షిప్ వెనుక భాగం, సోమన్నపాలెం ఎస్సీ కాలనీ, కాపులుప్పాడ శివారులో అక్రమ క్వారీ నిర్వహిస్తున్నట్టు ఆర్డీవో సంగీత్ మాధుర్‌కు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు పోలీసులు దాడులు చేసి 15 మందిపై కేసు నమోదు చేశారు.

నాదస్వర విద్వాంసుడు వెంకటరమణకు సన్మానం

సింహాచలం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న నాదస్వర విద్వాంసుడు ఎన్. వెంకటరమణను రాష్ట్ర ప్రభుత్వ విప్ పీజీవీఆర్ నాయుడు (గణబాబు) శనివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆలిండియా రేడియో సంస్థ వెంకట రమణను ఏ టాప్ గ్రేడ్ కళాకారుడిగా గుర్తించి, సర్టిఫికెట్ అందజేసింది. ఈమేరకు ఆయన్ను గణబాబు, ఈఓ త్రినాథరావుతో కలిసి సత్కరించారు.

హౌసింగ్‌కు ఇసుక కొరత

... 5వ పేజీ తరువాయి

మాత్రమే వస్తున్నాయి. నాగావళి నదిలో ఇసుకను ఎక్కువగా సంబంధిత కాంట్రాక్టరు ప్రైవేటు అవసరాలకు కేటాయిస్తున్నారు. గృహ నిర్మాణాలకు సరిపడా ఇసుక ఇవ్వడం లేదనే వాదన వినిపిస్తోంది. మొత్తం 65 లేఅవుట్లలో 1,30,598 ఇళ్లు మంజూరుకాగా 25,086 పూర్తయ్యాయి. మరో 6,338 ఇప్పటివరకూ ప్రారంభం కాలేదు. మిగిలినవి పలు దశల్లో ఉన్నాయి. అయితే వచ్చే నెలాఖరుకల్లా తొమ్మిది వేల ఇళ్లు పూర్తిచేయడంతోపాటు, మిగిలిన ఇళ్లకు సంబంధించి నిర్మాణాలు వేగవంతం కావాలంటే రోజుకు కనీసం 750 టన్నుల ఇసుక అవసరం. ఇంకా కూలీల సంఖ్య పెంచితే రోజుకు 1,000 టన్నులు కావాలని అధికారులను కాంట్రాక్టర్లు కోరుతున్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న 250 నుంచి 300 టన్నుల ఇసుక ఏ మూలకూ సరిపోవడం లేదని చెబుతున్నారు. ఇలాగైతే అధికారులు ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయడం అంత సులువుకాదని కాంట్రాక్టర్లు అంటున్నారు. కాగా శ్రీకాకుళం జిల్లాలో ఒక రీచ్ పూర్తిగా విశాఖపట్నంలో గృహ నిర్మాణాలకు కేటాయించాలని ఆ జిల్లా యంత్రాంగం ద్వారా రీచ్ కాంట్రాక్టర్‌ను కోరాలని అధికారులు నిర్ణయించారు. ఇసుక కొరత నిర్మాణాలకు ఇబ్బందిగా మారిందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుతానికి రోజుకు 750 టన్నులు ఇసుక సరఫరా చేసేలా కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్నామన్నారు.

అనంతుని దీపోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- ఘాట్ రోడ్డు పూర్తి కాకపోవడంతో అధికారులపై ఆగ్రహం



ఉత్సవం పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా, తదితరులు

పద్మనాభం రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభుడి దీపోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీపోత్సవానికి ఘాట్ రోడ్డు, కలశ ప్రతిష్ఠ పనులను సకాలంలో ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను ప్రశ్నించారు. లక్షలాది మంది వచ్చే ఉత్సవం ఏర్పాట్లపై నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులు ముందే నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పినా.. ఎందుకు చేయలేదని అడిగారు. ఈఓ నానాజీబాబు మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్, అధికారుల మధ్య సమన్వయం లోపం వల్ల పనులు సకాలంలో పూర్తి కాలేదని సమాధానం ఇవ్వగా వచ్చే నెలలో ఘాట్ రోడ్డు, కలశ ప్రతిష్ఠ పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీపోత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున మహిళా పోలీసులను అధిక సంఖ్యలో బందోబస్తుకు నియమించాలని సూచించారు. అలాగే వైద్యులు, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి కళాకారులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఆయన దీపోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, నార్త్ ఏసీపీ అప్పలరాజు, విద్యుత్ శాఖ ఈఈ పోలాకి శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయకుమార్, తహసీల్దార్ ఆనందరావు, సింహాచలం ఏఈవో రాజేంద్రకుమార్, ఏఈ రాంబాబు, నాయకులు కోరాడ రమణ,నగేశ్‌కుమార్, దామోదరరావు. రామానాయుడు, లీలావతి, గొర్రెపాటి పెద ఎర్నినాయుడు, ఎం. మహేశ్వరరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



భక్తులతో కిటకిటలాడుతున్న సింహగిరి

సింహాచలం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. వేకువజాము నుండే ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు నగరం నలుమూలలు నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. వరాహ పుష్కరిణిలో స్నానం చేసి, భైరవస్వామిని దర్శించుకుని అమృత కలశాలు సమర్పించారు. అక్కడి నుంచి కొందరు మెట్ల మార్గంలో, మరికొందరు బస్సుల్లో సింహగిరికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రముఖుల దర్శనం

గుజరాత్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్‌రాయ్ వరాహలక్ష్మీనృసింహస్వామిని శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆయనకు దేవాలయ ఏఈఓ ఆనందకుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసిన న్యాయమూర్తి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మ వారి ఆలయంలో కుంకుమ పూజలు తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు శాలువతో సత్కరించి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అలాగే స్వామివారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, డీఐజీ గోపీనాథ్ జట్టీ, న్యూఢిల్లీకి చెందిన ఉపాధి హామీ పథకం డిప్యూటీ సెక్రటరీ ఆశిష్‌కుమార్, ఐఎఫ్ఎస్ డైరెక్టర్ కిరణ్ పాడికుమార్ కూడా దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు, ఏఈఓలు ఆనందకుమార్, రాంబాబు ఆహ్వానం పలికారు.

క్రీడాకారులకు అభినందన సభ

కొమ్మాది, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా బాస్కెట్ బాల్ అధ్యక్షుడు, ఎన్ఐఎఫ్ఎస్ విద్యా సంస్థల సీఈఓ సునీల్ మహంతి అన్నారు. శనివారం పీఎంపాలెం మాలతాంబా విద్యానికేతన్‌లో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.

ముగిసిన సత్యసాయి జయంత్యుత్సవాలు

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో భగవాన్ సత్యసాయి సేవా సమితిలో జరుగుతున్న సత్యసాయిబాబా జయంత్యుత్సవాలు శనివారం రాత్రిలో ముగిసాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, సేవా సమితి కన్వీనరు సూర్య సన్యాసిరావు, పాల్గొన్నారు.



జలధారల వివరాలతో ఉన్న బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్, దేవస్థానం అధికారులు

జలధారల పరిరక్షణకు చర్యలు

వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్

సింహాచలం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సింహగిరిపై ఉన్న సహజసిద్ధ జలధారల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు వీఎంఆర్‌డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. శనివారం వీఎంఆర్‌డీఏ, ధన్ ఫౌండేషన్, సింహాచల దేవస్థానం సంయుక్త నిర్వహణలో జలధారలపై వీఎంఆర్‌డీఏ కార్యాయలంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్ ఫౌండేషన్ ప్రతినిధి లోకేశ్ ఇప్పటివరకు సింహగిరిపై, నగర పరిసరాల్లో ఉన్న పలు జలధారలపై చేసిన అధ్యయనాన్ని వివరించారు. 34 సహజ జలధారలు ఉండగా వాటిలో 18 ధారలను గుర్తించి, మ్యాప్ సహకారంతో చూపించారు. దేవస్థానం ఈఓ త్రినాథరావు సింహగిరిపై ఉన్న జలధారలు అప్పన్న ఆలయానికి ఏవిధంగా ఉపయోగపడుతున్నది వివరించారు. అనంతరం జలధారలపై చేసిన అధ్యయనానికి సంబంధించిన ప్రొఫైల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ధన్ ఫౌండేషన్ సీఈఓ వెంకటేశన్, సింహాచల దేవస్థానం ఈఈ డిజి శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 25 మంది ఎంపిక

తగరపువలస, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస అవంతి ఫార్మశీ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 25 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఏసీఎస్ ఇన్నోటెక్ కంపెనీ ప్రతి నిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వంద మంది విద్యార్థులు హాజరు కాగా 25 మందిని ఎంపిక చేశామని ప్లేస్‌మెంట్ అధికారి రూబెన్ తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు అభినందించారు.



కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ అధికారులు, తదితరులు

తీరం పరిశుభ్రత.. అందరి బాధ్యత

సాగర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ విశాఖ కార్యక్రమంలో భాగంగా తీర ప్రాంతాలను కూడా శుభ్రపరుస్తున్నామని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ అన్నారు. రుషికొండ బీచ్‌లో జీవీఎంసీ, ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా స్వచ్ఛ బీచ్ కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీరం పరిశుభ్రత అందరి బాధ్యత అని, బీచ్ పరిశుభ్రతా కార్యక్రమాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీ సర్ ఎం. విజయలక్ష్మి, శానటరీ ఇన్‌స్పెక్టర్ రవి, సూర్యకుమారి, కో ఆర్డినేటర్ కార్తీక్ పాల్గొన్నారు.

15,287

... 5వ పేజీ తరువాయి

లేదా ఆఫ్‌లైన్‌లో అయితే సంబంధిత ఓటరు నమోదు అధికారి, సహాయ నమోదు అధికారికి నిర్ణీత దరఖాస్తు ఫారంలో అందజేయాలని సూచించారు. ఇంకా కొత్తగా ఓటరుగా నమోదుకు లేదా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని ఉపాధ్యాయులు వచ్చే నెల తొమ్మిదో తేదీలోగా తమ దరఖాస్తులు అందజేయవచ్చునన్నారు. ఈనెల ఒకటో తేదీ నాటికి ఆరేళ్ల ముందు మాధ్యమిక పాఠశాలకు తక్కువకాని విద్యా సంస్థలో కనీసం మూడేళ్లపాటు బోధనానుభవం ఉండాలని, అందుకు సంబంధించిన ధ్రువీకరణపత్రం, ఇతర డాక్యుమెంట్లు అంటే నివాస ధ్రువపత్రం, పాస్ పోర్టు ఫొటో జతచేసి ఫారం-19 సమర్పించాలన్నారు. కాగా అభ్యంతరాలు పరిష్కరించి వచ్చే నెల 30న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

భూ విలువల పెంపుపై కసరత్తు

... 5వ పేజీ తరువాయి

ఉన్నాయి. ఎండాడ, రుషికొండ, మధురవాడ, ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి...ఇలా శివారు ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఉన్నచోట కొత్త వెంచర్లు వస్తున్నాయి. అక్కడ రేట్లు పెరిగాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్నారు. ప్రభుత్వం కోరితే నగరంలో భూముల ధరలు 20 శాతం వరకు, శివార్లలో 30 నుంచి 40 శాతం వరకు పెంచుతూ ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంది. ఈ ధరలను ప్రభుత్వానికి పంపే ముందు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఉండే కమిటీలో జీవీఎంసీ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈఓ, మండల తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ తదితరులు చర్చించి రేటు నిర్ణయిస్తారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఇక విశాఖ నగరంలో ప్లాట్ల ధరలకు వస్తే నిర్మాణ వ్యయం పెరగడంతో చ.అ. రేటు పెంచి విక్రయిస్తున్నారు. ఆ మేరకు ప్లాట్ల మార్కెట్ విలువలు కూడా పెంచే అవకాశం ఉంది.

అభ్యంతరాలకు ఆహ్వానం

జిల్లాలో చాలాచోట్ల అనుకోకుండా కొన్ని తప్పులు దొర్లాయి. నివాసం ఉండే ప్రాంతాలు వాణిజ్య ప్రాంతాలు పుస్తకాల్లో నమోదు చేశారు. దానివల్ల అక్కడి రేటు, పన్నులు అధికంగా ఉంటాయి. అలాంటివి ఏమైనా ఉంటే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, సరిచేయాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖను ఆదేశించింది. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు తెలిపారు.

స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి ఓవరాల్ చాంప్ విశాఖ

విశాఖపట్నం స్పోర్ట్సు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నీలో విశాఖ బాలుర, బాలికల జట్లు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. మచిలీపట్నంలో జరిగిన అండర్-17 బాలికల విభాగంలో క్రీడాకారిణులు 13 స్వర్ణ, ఒక రజత, ఒక కాంస్య పతకంతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకోగా బాలురు విభాగంలో బాక్సర్లు తొమ్మిది స్వర్ణ,ఒక రజత, మూడు కాంస్య పతకాలతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని సాధించారు. అండర్-14 బాలుర విభాగంలోనూ అద్భుతంగా రాణించి పది స్వర్ణ పతకాలు, ఒక రజత పతకంతో ఓవరాల్ చాంపియన్ కైవసం చేసుకున్నారు.

4 నుంచి ఫరక్ విద్యా సర్వే : డీఈఓ

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వచ్చే నెల 4వ తేదీ నుంచి జరగనున్న ఫరక్ విద్యాసర్వేను ఛాత్రోపాధ్యాయులు విజయవంతం చేయాలని డీఈఓ డాక్టర్ ఎన్. ప్రేమ్‌కుమార్ చెప్పారు. డైట్ కళాశాలలో ఫరక్ అచీవ్మెంట్ సర్వేపై ఛాత్రోపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణలో శనివారం ఆయన మాట్లాడారు. సర్వేకు క్షేత్ర పరిశీలకులుగా ఎంపిక చేసిన ఛాత్రోపాధ్యాయులు శిక్షణలో చెప్పిన ప్రతి అంశాన్ని అవగాహన చేసుకుని సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. డైట్ ప్రిన్సిపాల్ జ్యోతికుమారి మాట్లాడుతూ సర్వే కోసం ఎంపిక చేసిన పాఠశాలలను సందర్శించినపుడు ఉపాధ్యాయులతోను, విద్యార్థులతోను స్నేహపూర్వకంగా మెలుగుతూ సర్వే అంశాలను సంపూర్ణ సమాచారంతో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు గొట్టేటి రవి,ఉపాధ్యాయుడు సన్యాసినాయుడు, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి ఎంవీ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము 5 గంటల నుంచే ఆలయం వద్ద బారులు తీరారు. కార్తీక మాసం కావడంతో ఎక్కువ మంది తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు.

నిఫ్ట్ కేంద్రంలో ప్రవేశాలకు ఆహ్వానం

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) హైదరాబాద్ కేంద్రంలో 2025 జులై నుంచి ప్రవేశాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని క్యాంపస్ అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.ఎం.అన్నాజీ శర్మ తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్ ప్రవేశాల క్యాలెండర్ 2025 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈనెల 20న ప్రారంభమయ్యాయని, గడువు 2025 జనవరి 6 వరకు ఉందన్నారు. అన్ని యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లకు లిఖితపూర్వక ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 9న జరుగుతుందన్నారు. సిట్యుయేషన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ తుది ఫలితాల ప్రకటన, ఆన్‌లైన్ సీట్ల కేటాయింపు ఏప్రిల్‌లో ఉంటాయన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐఎఫ్‌టీ.ఏసీ.ఇన్/అడ్మిషన్ మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

3 ఇసుక యార్డులు

... 5వ పేజీ తరువాయి

టెండర్లు ఆహ్వానించింది. గాజువాకకు 19 దరఖాస్తులు రాగా...గుంటూరుకు చెందిన నాగేంద్ర ఇన్‌ఫ్రా సంస్థ దరఖాస్తు మాత్రమే సాంకేతికంగా అర్హత సాధించింది. అలాగే ముడసర్లోవలో స్టాకు పాయింట్ నిర్వహణకు 17 దరఖాస్తులు రాగా ఎనిమిది సంస్థలు అర్హత సాధించగా వారి నుంచి లాటరీ ద్వారా గుంటూరుకు చెందిన నన్నపనేని ఎర్త్ మూవర్స్ సంస్థను ఎంపిక చేశారు. భీమిలిలో పాయింట్ నిర్వహణకు 13 సంస్థలు దరఖాస్తు చేయగా రాజమండ్రికి చెందిన ఎస్ఐఎస్ఎస్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థ అర్హత సాధించింది. పాయింట్ నిర్వహణకు నాలుగు ఎకరాలు అవసరం. దానిని లీజుకు తీసుకోవాల్సి ఉంటుంది. టెండర్ల దాఖలుకు రూ.రెండు కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉండడం, సాలీనా రూ.రెండు కోట్ల టర్నోవర్‌తోపాటు ఏటా కనీసం రూ.కోటి విలువైన పనులు చేసి ఉండాలన్న నిబంధన పెట్టారు. అలాగే స్టాకు యార్డుగా గుర్తించే భూమి ప్రధాన రహదారికి ఆనుకుని లేదా సమీపంలో ఉండాలని నిబంధన ఉంది.

స్టాకు పాయింట్లలో 10 వేల టన్నుల నిల్వలు

ప్రతి స్టాకు పాయింట్‌లో కనీసం పది వేల టన్నుల ఇసుక నిల్వ ఉండేలా కాంట్రాక్టు పొందిన సంస్థ చూసుకోవాలి. శ్రీకాకుళం, రాజమండ్రి నుంచి ఇసుక తీసుకువచ్చేందుకు ఈ సంస్థలకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది. ప్రత్యేకించి రీచ్‌లు కేటాయించే అవకాశం ఉంది. నగరంలో చిన్నపాటి నిర్మాణదారులు, ఇళ్ల మరమ్మతులు చేసుకునే వారికి ఇసుక సరఫరా చేసేందుకు ఈ స్టాకు పాయింట్లు ఏర్పాటుచేస్తున్నారు. వీటి నుంచి నగరంలో ఏమూలకైనా గరిష్ఠంగా 20 టన్నుల ఇసుక విక్రయిస్తారు. ఒకటి, రెండు టన్నులు కూడా కొనుగోలు చేయవచ్చు. కాగా ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ఇసుక విక్రయాలు చేపట్టాల్సి ఉంటుందని గనుల శాఖ ఏడీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. అంతకు మించి ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మూడు సంస్థల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించి నిబంధనలు ఉల్లంఘిస్తే కాంట్రాక్టు రద్దు చేస్తామన్నారు.

గాజువాక పాయింట్ ఎంపికపై ఆరోపణలు

గాజువాకలో బీహెచ్‌పీవీ వద్ద స్టాకు పాయింట్ ఏర్పాటుకు గుంటూరుకు చెందిన ఒక సంస్థకు అవకాశం ఇచ్చారు. అయితే ఆ పాయింట్ కోసం మరొకరు కూడా పోటీ పడ్డారు. ఆయన ఏడెకరాలు స్థలం చూపించినా కాదని గుంటూరుకు చెందిన కంపెనీని ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా ఒక సంస్థ మాత్రమే భూమి చూపించిందన్నారు. అందువల్ల ఆ సంస్థ దరఖాస్తు మాత్రమే సాంకేతిక బిడ్డింగ్‌లో నిలబడిందన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న పర్యాటక శాఖాధికారి జ్ఞానవేణి

రామాద్రి బీచ్ పార్కులో దుకాణాలు తొలగింపు

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రామాద్రి బీచ్ పార్క్‌లో వున్న దుకాణాలను పర్యాటక శాఖాధికారులు శనివారం తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న వ్యాపారులు అక్కడికి చేరుకుని తొలగింపు పనులను అడ్డుకున్నారు. కనీస సమాచారం లేకుండా దుకాణాలను తొలగిస్తే తాము ఎలా బతకాలని అధికారులను ప్రశ్నించారు. వారితో పాటు 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, వార్డు టీడీపీ నాయకులు పాసి త్రినాథ్‌కుమార్, గరికిన ఎల్లయ్య, వైసీపీ నాయకుడు దూడ అచ్యుతరావు, బీజేపీ నాయకుడు వాసుపల్లి శ్రీహరి, మంగమారిపేట మత్స్యకార నాయకులు జేసీబీలకు అడ్డుపడ్డారు. దీంతో జిల్లా పర్యాటక శాఖాధికారిణి ఎస్‌డీసీ జ్ఞానవేణి వారితో మాట్లాడారు. ప్రభుత్వం 2018లో సర్వే నంబరు 293లో పర్యాటక శాఖకు 6.20 ఎకరాలు అప్పగించిందని చెప్పారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని బీచ్ రిసార్ట్స్ ప్రాజెక్టుకు అప్పగించడంతో ఆక్రమణలు తొలగిస్తున్నామని తెలిపారు. ఈ దశలో అధికారులకు వ్యాపారులకు మధ్య కొంత వాగ్వాదం జరిగింది. అనంతరం వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను తొలగించుకున్నారు. రామాద్రి బీచ్ నుంచి తొట్లకొండ వరకూ సుమారు 27 దుకాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో భీమిలి తహసీల్దార్ రామారావు, జోనల్ కార్యాలయం ఏసీపీ రామకృష్ణ, సీఐ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ కల్పనాకుమారి

సాగర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జన జాతీయ గౌరవ దివస్ వేడుకల్లో భాగంగా రుషికొండ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్ కళాశాలల క్రీడా ఆవరణలో శనివారం నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ కల్పనాకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయన్నారు. టీసీఆర్ టీఎం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం గర్వించతగ్గ విషయమని చెప్పారు. అనంతరం ఆర్చరీ, జావెలిన్ త్రో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8 ఐటీడీఏలకు చెందిన 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా అంతకముందు ఆమె రుషికొండలో ఏర్పాటు చేసిన గిరిజన సంతను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీసీఆర్ అండ్ టీఎం ఈడీ డాక్టర్ రాణిమందా, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఫోన్ అడిక్షన్

... 5వ పేజీ తరువాయి

భవిష్యత్తులో సెల్‌ఫోన్ అడిక్షన్‌లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. సెల్‌ఫోన్ స్క్రీన్‌ను పదే పదే టచ్ చేయడం వల్ల నిద్రలో కూడా పిల్లలు చేతిని అలా ఆడిస్తూనే ఉంటారని, మెదడుపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించి మానసిక సమస్యలకు దారితీయవచ్చునని హెచ్చరిస్తున్నారు.

ఫోన్‌లోనే ఆనందాన్ని వెతుక్కుంటూ..

ఒకప్పుడు పిల్లలు బయట అనేక రకాల ఆటలు ఆడుకునేవాళ్లు. కానీ, పట్టణీకరణ, స్కూల్స్‌లో గ్రౌండ్స్ లేకపోవడంతో క్రీడలకు దూరంగా ఉండిపోతున్నారు. ఇళ్లల్లోనే గంటల తరబడి ఉంటున్న పిల్లలు ఆనందం కోసం ఫోన్, ట్యాబ్ ఎక్కువసేపు వాడుతున్నారు. చిన్న వయసులో గేమ్స్, ఆటలు వీడియోలు చూడడం ద్వారా కోరుకునే ఆనందం వయసు పెరుగుతున్న కొద్దీ రకరకాలుగా మార్పు చెందే ప్రమాదం ఉంది. చిన్న వయసులోనే పోర్న్ చూడడం, బెట్టింగ్, పేకాట వంటివి ఆడడం ద్వారా జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇటువంటి కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

అనారోగ్య సమస్యలు..

ఫోన్ అధికంగా వినియోగించే చిన్నారుల్లో సోషలైజేషన్ పూర్తిగా దెబ్బతింటుంది. దీనివల్ల పిల్లలు అన్ని విషయాల్లోనూ వెనుకబడిపోతారు. ఏకాగ్రత లోపిస్తుంది. సెల్‌ఫోన్ రేడియేషన్ వల్ల పలు ఇబ్బందులు ఎదురుకావచ్చు. యూవీ కిరణాలు పిల్లల కళ్లను దెబ్బతీస్తాయి. కంటిలోని సున్నితమైన రెటీనాపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ స్క్రీన్ వెలుతురుతో కంటి చూపు క్రమంగా తగ్గుతుంది. కొందరు చిన్నారులు ఫోన్‌తో ఎక్కువ సమయం గడపడం వల్ల మాటలు కూడా మరిచిపోతున్నారని, తల్లిదండ్రులు కూడా దీనిని గుర్తించలేకపోతున్నారని నిపుణులు చెబుతున్నారు. అదే పనిగా కూర్చుని ఫోన్ చూడడం వల్ల వెన్ను సంబంధిత సమస్యలు, ఒబెసిటీ ఇబ్బందులు వేధిస్తాయి. ఇంకా గందరగోళం, ఆలోచనా శక్తి తగ్గడం వంటి సమస్యలు కూడా వస్తాయి. తెలివితేటలు మందగించవచ్చు. 13 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్కులు సెల్‌ఫోన్ అతి వినియోగంతో డిప్రెషన్, తీవ్రమైన ఒత్తిడి వంటి వాటితో ఇబ్బందిపడుతున్నారు. ఈ వయసువారు ఎక్కువగా గేమ్స్ ఆడడంతోపాటు చూడకూడని వెబ్‌సైట్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు పలు అధ్యయనాలు వెల్లడించాయి.

బయటపడే మార్గాలు..

పిల్లలు ఉన్నప్పుడు తల్లిదండ్రులు కూడా అత్యవసరమైతే తప్ప ఫోన్లకు దూరంగా ఉండాలి. ఏవైనా బొమ్మలు కొనిచ్చి వాటితో ఆడుకునేలా చేయడం ద్వారా పిల్లలు అన్నం తినేలా చేయవచ్చు. సెల్‌ఫోన్‌లోనే ఆనందం దొరుకుతుందనే భావనను పిల్లల నుంచి బయటకు తీసేయాలి. ఆ ఆనందాన్ని వాళ్లకు బయట లభించేలా చేయాలి. ఇందుకోసం మైదానాలకు తీసుకువెళ్లి ఆడించడం, డ్యాన్స్, యోగా వంటి తరగతుల్లో చేర్పించడం చేయాలి. పిల్లలను శారీరక శ్రమ కలిగించే కార్యక్రమాల్లో భాగం చేయడం ద్వారా మాత్రమే ఈ తరహా అలవాట్లకు దూరంగా ఉంచేందుకు అవకాశం ఉంటుంది.

పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు చేతుల్లోనే



- డాక్టర్ జి.భాగ్యారావు, మానసిక వైద్య నిపుణులు

చిన్నారుల సెల్‌ఫోన్ వినియోగం అసాధారణ రీతిలో పెరిగింది. ఏడాది నుంచి ఆరేళ్ల పిల్లల వరకూ అన్నం తినాలంటే తప్పనిసరిగా ఫోన్ ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. పదేళ్ల వయసు వచ్చేసరికి పిల్లల్లో ఫోన్ వినియోగం వ్యసనంగా మారుతోంది. అలవాటు పరిధి దాటితే ఎవరూ చెప్పినా ప్రయోజనం ఉండదు. కొన్నిసార్లు మందులు వినియోగించి మాన్పించే స్థాయికి కూడా పిల్లలు వెళ్లిపోతారు. మానసిక రోగాలకు ఈ అలవాటు కారణం అవుతుంది. దీనికి బాధ్యత తల్లిదండ్రులే వహించాలి. వీటి నుంచి బయటపడే మార్గాలను వారే చూడాలి. మైదానాలకు తీసుకువెళ్లడం, ఆటల్లో భాగస్వామ్యం చేయడం, మ్యూజిక్, యోగా, డ్యాన్స్ వంటి కోర్సుల్లో చేర్పించడం ద్వారా సెల్‌ఫోన్‌కు దూరం చేయవచ్చు. అలా చేస్తే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారు.

ప్రచారం లేని గిరిజన స్వాభిమాన ఉత్సవం

... 5వ పేజీ తరువాయి

నిర్వహించలేదు. కనీసం మీడియాకు కూడా సమాచారం లేదు. బీచ్ రోడ్డులో శని, ఆదివారాల్లో ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా జనాలు భారీగా హాజరు కావడం రివాజు కాబట్టి, నృత్యాలు చూడడానికి, అక్కడే అమ్మేవి కొనడానికి అంతా అటు వైపు వెళ్లారు. అధికారికంగా కార్యక్రమాన్ని ఎవరూ అడ్రస్ చేయలేదు. నగరంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి, ఎవరినీ పిలవకపోవడం చూస్తుంటే ఏపీటీఆర్ఐ వ్యవహారాలపై ఎవరూ దృష్టి పెట్టడం లేదని తెలుస్తోంది.

సంక్షిప్తంగా..

మహారాష్ట్రలో బీజేపీది చారిత్రక విజయం

» మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్సీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తాను ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించిన అల్లె ప్రాంతంలోని లాతూర్, బీడ్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో వంద శాతం బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో ఇచ్చిన ఈ తీర్పుతో భారతదేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు



ఆరిలోవ, నవంబరు 23 : (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ బీటీఆర్ నగర్ రోడ్డులో గల సత్యసాయిబాబా మందిరంలో శనివారం భగవాన్ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో సాయి భక్తులు విచ్చేయగా, వారి మధ్య ఆలయ నిర్వాహకులు కేక్‌ను కట్ చేశారు. అనంతరం సాయిబాబాకు వివిధ రకాల పుష్పాలతో పూజలు చేశారు.

ఉమామహేశ్వరరావుకు ఆర్యభట్ట ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు



ఉమామహేశ్వరరావును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ విజయబాబు

మద్దిలపాలెం, నవంబరు 23 : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంస్కృతం అధ్యాపకుడు పోల ఉమామహేశ్వరరావుకు నీతిఅయోగ్ ఇండియా, వెల్‌రెడ్ ఫౌండేషన్ ప్రదానం చేసే ఆర్యభట్ట ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు లభించింది. ఈ నెల 21న నిర్వహించిన జాతీయ స్థాయి వర్చువల్ కార్యక్రమంలో వెల్‌రెడ్ ఫౌండేషన్ ఇండియా డైరెక్టర్ రస్ బిహారీ కాయేటి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ విజయబాబు ఉమామహేశ్వరరావుకు అభినంది మాట్లాడారు. విద్యారంగంలో ఉమామహేశ్వరరావు విద్యారంగంలో చేసిన దీర్ఘకాలిక కృషికి అవార్డు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **మెకానిక్ రాఖీ:** మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)
- **దేవకీనందన వాసుదేవ:** జగదాంబ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **జీబ్రా:** శారద, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), తాతా (తగరపువలస)
- **కంగువా:** సంగం, రమాదేవి, శ్రీరామ, కామేశ్వరి, మౌర్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక)
- **లక్కీ భాస్కర్:** వెంకటేశ్వర
- **అమరన్:** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 54, టమాటా 36, వంకాయలు (తెలుపు)32, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 34, పచ్చిమిర్చి 32, కాకరకాయలు 38, బీరకాయలు 34, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 38, క్యాబేజి 34, క్యారెట్ 72 దొండకాయలు 34, బంగాళ దుంపలు 40, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 62, పొటల్స్ 50, కీర దోస 26, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడ దుంపలు 34, కంద 66, దేముడు చిక్కుడు 68, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్రపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	580
విజయనగరం	584
శ్రీకాకుళం	584

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

ప్రపంచ దేశాలు గర్వించదగిన నేత మోదీ

» జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం
» విశాఖలో 'పవర్ విత్ ఇన్' పుస్తకం ఆవిష్కరణ



'పవర్‌విత్ ఇన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు బాలసుబ్రహ్మణ్యం, ఎన్ఎంసీ సభ్యుడు డా.సంతోష్‌కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యకర్త రవికుమార్ అయ్యర్, డాక్టర్ సోమరాజు

మద్దిలపాలెం , నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలు గర్వించదగిన నాయకుడు భారత్ ప్రధాని నరేంద్రమోదీ అని జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన రాసిన 'పవర్‌విత్ ఇన్' పుస్తకాన్ని శనివారం ఏయూ వైవీఎస్ ఆడిటోరియంలో గ్లోబల్ ఇల్యూమిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ యాభై ఏళ్ల ప్రజా జీవితంలో భాగస్వాములైపోయారన్నారు. భారత దేశానికి విజ్ఞాన సంపదైన మోదీ గురించి ప్రపంచ దేశాల ప్రజలు తెలుసుకోవడానికి పవర్‌విత్ ఇన్ పుస్తకం రాశానన్నారు. త్వరలోనే పుస్తకాన్ని హిందీలో ముద్రిస్తామని చెప్పారు. జాతీయ మెడికల్ కమిషన్ సభ్యుడు డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి మోదీ నాయకత్వం అవసరమన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యకర్త రవికుమార్ అయ్యర్ మాట్లాడుతూ మోదీ దృఢమైన నాయకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీఎన్ మాధవ్, మేడపాటి రవీంద్ర, డాక్టర్ ఉదయ్, ఏయూ ఫైనాన్స్ అధికారి సూర్యారావు, డాక్టర్ సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.



సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ శశిభూషణరావు

జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) :ఆంధ్రా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇన్‌క్లూజన్ 2024 డిసెంబరు 3, 4 తేదీల్లో 'చేర్పు దిశగా వికలాంగులకు సాధికారిత' అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించనున్నారు. శనివారం ఈ సెమినార్ బ్రోచర్‌ను ఏయూ వీసీ జి.శశిభూషణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు, అవకాశాలు, ప్రత్యేకించి వికలాంగులకు అందుబాటులో ఉండేలా సమ్మిళిత సమాజాన్ని సృష్టించడం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా రిలేషన్స్ డైరెక్టర్ చల్లా రామకృష్ణ, అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఈశ్వర్‌కుమార్, యూజీ ఎగ్జామినేషన్స్ డీన్ నానాజీ, సెమినార్ డైరెక్టర్ పి.సుబ్బారావు డాక్టర్ బాబావలి, శివరామకృష్ణ, శాంతారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎం అప్పలనాయుడు

బస్సులన్నీ మంచి కండిషన్‌తో ఉండాలి

» ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు

ద్వారకా బస్‌స్టేషన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజియన్ చెందిన అన్ని బస్సులు మంచి కండిషన్‌తో ఉండాలని, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సులన్నీ శత శాతం కండిషన్‌తో నడిచేలా చూడాలని రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు గ్యారేజీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, మెకానిక్‌లకు ఆదేశించారు. ద్వారకా కాంప్లెక్స్‌లోని రీజనల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ఆయన గ్యారేజీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమలై, పంచారామాలు, పంచవైష్ణవ క్షేత్రాలకు రాకపోకలు సాగించే బస్సులు సాంకేతిక లోపాలతో మార్గమధ్యంలో నిలిచిపోకుండా చూడాలని సూచించారు. ప్రయాణికుల నమ్మకమే ఆర్టీసీ మనుగడ అని అన్నారు. దీనిని నిలబెట్టుకునేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు.

వైద్యురాలిపై దాడి ఘటనలో ముగ్గురి అరెస్టు

గోపాలపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వైద్యురాలిపై దాడి ఘటనలో గోపాలపట్నం పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గోపాలపట్నం సీఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 15న రాత్రి విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై ఓ రోగి కుటుంబికులు విధులకు ఆటకం కలిగించడంతో పాటు ఆమెపై దాడి చేసిన ఘటనపై ఆస్పత్రి వైద్యురాలు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రి సిబ్బందిని, రోగుల్ని విచారించడంతో పాటు సీసీ ఫుటేజీలను పరిశీలించి సుమారు ఐదురోజులు దర్యాప్తు చేపట్టిన తరువాత వైద్యురాలిపై దాడి జరిగినట్లు నిర్ధారించుకున్నారు. వైద్యురాలిపై దాడికి పాల్పడిన రామ్ ప్రసాద్, ఆదిలక్ష్మి, నాగరాజుల్ని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పుదుచ్చేరిపై చండీగఢ్ విజయం

విశాఖలో సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నీ ప్రారంభం

విశాఖపట్నం-స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నీలో భాగంగా శనివారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో చండీగఢ్ ఐదు వికెట్ల తేడాతో పాండిచ్చేరిపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాండిచ్చేరి నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 183 పరుగులు చేసింది. ఓపెనర్ అజయ్ రోహెరా కేవలం 56 బంతుల్లో 13 బౌండరీలు, 4 సిక్సర్లతో సెంచరీ (105) సాధించాడు. అంకిత్‌శర్మ (24), కృష్ణ (30 నాటౌట్) రాణించారు. చండీగఢ్ బౌలర్లలో సందీప్‌శర్మ, నిషంక్ బిర్ల చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చండీగఢ్ 19.1 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 184 పరుగులతో లక్ష్యాన్ని ఛేదించింది. మిడిల్ ఆర్డర్‌లో శివం బంబ్రి (69), రజన్‌గఢ్ భవా (61) అర్ధ సెంచరీలు చేయగా, గౌరవ్‌పురి 27 (నాటౌట్) పరుగులతో రాణించి జట్టుకు విజయాన్నందించారు. పాండిచ్చేరిలో గౌరవ్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు.

బుచ్చిరాజుపాలెంలో మూడు ఇళ్లలో చోరీలు

» 15 తులాల బంగారం, రూ.7 లక్షలు అపహరణ

మర్రిపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ఎయిర్‌పోర్ట్ క్రైం పోలీసుస్టేషన్ పరిధి బుచ్చిరాజుపాలెం గవరవీధిలోని మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడి బంగారం, నగదు అపహరించారు. ఈ ఘటనకు సంబంధించి వెస్ట్ సబ్‌డివిజన్ క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

బుచ్చిరాజుపాలెం గవరవీధి రైల్వేట్రాక్ సమీపంలోని మూడంతస్తుల భవనంలో వానపల్లి పోతురాజు, గంగాయమ్మ వృద్ధ దంపతులు నివాసముంటున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వారు ఇంటికి తాళం వేసి నర్సీపట్నం వెళ్లారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి దొంగలు తలుపులు విరగ్గొట్టి ఇంట్లో ఉన్న నగదు, బంగారం కాజేశారు. చోరులు అదే ఇంట్లో కింద పోర్షన్‌లో కూడా ప్రవేశించి వెండి వస్తువులు దోచుకున్నారు. అనంతరం ఇంటి వెనుక ఉన్న గ్రూప్‌హౌస్ వద్దకు వెళ్లి కింద పోర్షన్‌లో ఎవరూ లేకపోవడం గమనించి తలుపు గొళ్లెం విరగ్గొట్టి పడకగదిలోకి ప్రవేశించారు. బీరువాలో దాచిన నగదు, బంగారం దోచుకెళ్లారు. ఆ ఇంట్లో ఒక గదిలో కట్టేసి ఉన్న కుక్క అరుస్తుండడంతో ఆ గదికి గడియ పెట్టేసి అక్కడ నుంచి పరారయ్యారు. దొంగతనం జరిగిందని ఉదయాన్నే గుర్తించిన స్థానికులు ఇళ్ల యజమానులకు సమాచారం అందించగా, వారు ఎయిర్‌పోర్ట్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



చోరులు విరగ్గొట్టిన బీరువా



మరో ఇంట్లో చెల్లాచెదురుగా పడేసిన సామగ్రి

వెస్ట్ సబ్‌డివిజన్ క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీమ్ సిబ్బంది వేలిముద్రలు సేకరించారు.

ఇళ్ల యజమానులు పోతురాజు గంగాయమ్మ తమ ఇంట్లో 15 తులాల బంగారం, రూ.7 లక్షలు పోయినట్టు ఫిర్యాదు చేయగా, గ్రూప్‌హౌస్‌లో నివాసముంటున్న ధనాల సత్యవతి తమ ఇంట్లో అరతులం బంగారం, 18 తులాల వెండి పోయినట్లు పోలీసులకు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

అదానీతో ఒప్పందాలు రద్దు చేయాలి

» సీపీఎం ఆందోళన



అదానీ ఫ్లెక్సీ దహనం చేస్తున్న సీపీఎం నేతలు

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో రూ.2029 కోట్ల భారీ ముడుపులు అధికార, ప్రతిపక్ష పార్టీలకు ముట్టజెప్పినట్టు అమెరికా తూర్పు న్యూయార్క్ కోర్టు తెలియజేసిందని, తక్షణమే అదానీ సంస్థతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని నిరసన చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అదానీ బ్యానర్‌ను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అదానీ డిస్కంలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసి స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలన్నారు. గౌతమ్ అదానీ, మరో ఏడుగురు నిందితులు సెకీ నుంచి ఆంధ్రప్రదేశ్ డిస్కంలు ఏడు మెగావాట్లు సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019 నుంచి 2024 మధ్య కాలంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం 2029 కోట్లు ముడుపులు తీసుకున్నట్లు అమెరికా కోర్టు వెల్లడించిందన్నారు. తక్షణమే ఈ ఒప్పందాలన్నీ రద్దు చేయాలన్నారు. గంగవరం పోర్టును స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలని, డేటా సెంటర్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు కుమార్, సుబ్బారావు, పైడిరాజు, కృష్ణారావు తదితరులుపాల్గొన్నారు.

22వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు

మద్దిలపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 22వ వార్డు మంగాపురంకాలనీలో శనివారం టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి విశేష స్పందన లభిస్తోందన్నారు.

ఎకో టూరిజం పార్కు సందర్శించిన ఫారెస్ట్ కన్జర్వేటర్



కంబాల కొండ ఎకో టూరిజం పార్కు పరిశీలిస్తున్న కన్జర్వేటర్ దివాన్ మైథిల్

ఆరిలోవ, నవంబరు 23 : (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర అటవీ శాఖ కన్జర్వేటర్ ఎండీ దివాన్ మైథిల్ శనివారం కంబా కొండ ఎకో టూరిజం పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్శకుల తాకిడి అధికంగా ఉండేలా చూడాలని, పార్కును ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. సందర్శకులఅవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్తీక మాసం కావడంతో పిక్నిక్‌ల సందడి ఎక్కువగా ఉంటుందని, ఇక్కడకు వచ్చే వారికి అవసరమైన సదుపాయాలుఅందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రేంజర్ శాస్త్రినిఆదేశించారు.

కంబాలకొండ అభివృద్ధికి, నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి కన్జర్వేటర్ మైథిల్‌కు రేంజర్ శాస్త్రి వివరించారు. శిథిలమైన కాటేజీలను పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. బోటింగ్ కొలనుకు ఎదురుగా ఉన్న కాటేజీ పనులు చేపడుతున్నట్టు చెప్పారు. సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు మరిన్ని కల్పిస్తామన్నారు.

అనంతరం ఆయన సందర్శకులతో ముచ్చటించారు. పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని పలువురు సందర్శకులు ఆయనకు సూచించారు. దీంతో సందర్శకులకు ఆకట్టుకునేలా కంబాల కొండ పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని వారితో కన్జర్వేటర్ అన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరణ ప్రకటన చేయాలి

» 29న పర్యటనలో ప్రధాని ప్రకటించాలని సీఐటీయూ డిమాండ్
» కార్మిక, కర్షక మహాసభ జయప్రదం చేయాలంటూ బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, నేతలు

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 29న విశాఖ పర్యటన సందర్భంగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుందని, దానిని సెయిల్‌లో విలీనం చేస్తున్నట్టు ప్రకటించాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 26న కార్మిక కర్షక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను శరవేగంగా అమలు జరుపుతుందన్నారు. ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా విశాఖలో కార్మికవర్గం 1400 రోజుల నుంచి ఐక్యంగా పోరాడుతోందన్నారు. కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి యాజమాన్యాలకు మోదీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందన్నారు. ఈ నెల 26న ఉదయం దొండపర్తి రైల్వే డీఆర్ఎం ఆఫీస్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. గాజువాకలో ఈ నెల 24న భారీ కార్మిక ప్రదర్శన సభ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీఎఫ్‌టీయూ కార్యదర్శి దేవా, నేతలు వై.రాజు, సుబ్బారావు, వెంకట్‌రెడ్డి, అప్పలరాజు పాల్గొన్నారు.

లాడ్జిల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

» పలు హోటళ్లలో లోపాలు బట్టబయలు
» ఫైర్ ఎన్‌వోసీలు, ట్రేడ్ లైసెన్సులు, జీఎస్టీ సర్టిఫికెట్లు వంటివేమీ లేవు!



లాడ్జిలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నగర పోలీసులు శనివారం ఉదయం లాడ్జిలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మొత్తం 270 మంది 80 బృందాలుగా విడిపోయి 81 లాడ్జిలు/హోటళ్లు, ఐదు మెన్స్ హాస్టళ్లలో ఉదయం ఐదు నుంచి 11 గంటల వరకూ సోదాలు చేశారు. లాడ్జిలో దిగిన వారి వివరాలతో కూడిన రికార్డుల నిర్వహణ, విదేశీయులు ఉంటే వారి వివరాలు నమోదుచేశారా?, లేదా?, మైనర్లు హోటళ్లలో దిగడం, వ్యభిచారం, ఫైర్ సేఫ్టీ, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ సర్టిఫికెట్, మద్యం విక్రయాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పనిచేసే సిబ్బంది వివరాలు వంటి వాటిని పోలీసులు పరిశీలించారు. 47 హోటళ్లు/లాడ్జిలకు ఫైర్ ఎన్‌ఓసీ, 22 హోటళ్లకు జీఎస్టీ సర్టిఫికెట్, ఎనిమిది హోటళ్లకు ట్రేడ్ లైసెన్స్, 11 హోటళ్లకు ఫుడ్‌సేఫ్టీ సర్టిఫికెట్ లేవని గుర్తించారు. అలాగే ఐదు హోటళ్లలో అతిథుల వివరాలను సరిగా నమోదుచేయకపోవడం, 36 హోటళ్లలో లగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లు లేకపోవడం వంటి లోపాలు గుర్తించారు. వీటిపై చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ముందుకువెళతామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. భద్రతను పరిశీలించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నియంత్రించేందుకు తరచూ తనిఖీలు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.

బీచ్‌రోడ్డులో బీజేపీ 'మహా' సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్, నాగేంద్ర, రవీంద్రరెడ్డి తదితరులు

రామ్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అఖండ విజయం సాధించడంతో బీచ్‌రోడ్డులో విక్టరీ ఎట్ సీ వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని బాణసంచా పేలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. విజయ సంకేతంగా బీచ్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడు తూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనపై ప్రజలు ఆమోదయోగ్యంతో ఉన్నారని మరోసారి రుజువైందన్నారు. బీజేపీ మరింత వేగంగా దూసుకుపోతుందని, దేశాభివృద్ధిపై చెరగని ముద్ర వేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి , రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, నేతలు కాశీవిశ్వనాథరాజు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నతనం నుంచి సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాలి



వివిధ రాష్ట్రాల సంప్రదాయాలతో వస్త్రధారణలో విద్యార్థులు

వెంకోజీపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు చిన్నతనం నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతీసంప్రదాలయాలపై అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించినట్టు శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.రమణి తెలిపారు. ఇసుకతోటలోని శ్రీచైతన్య టెక్నో స్కూలులో శనివారం వివిధ రాష్ట్రాల సంస్కృతీసంప్రదాయాల దుస్తుల అలంకరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సంప్రదాయ దుస్తులను ధరించి ఒకరికొకరు ఫ్యాన్సీ డ్రెస్ పోటీ పడ్డారు.

అనంతరం జరిగిన సమావేశంలో రమణి మాట్లాడుతూ దేశంలోని విభిన్న భాషలున్నట్లే, విభిన్న సంప్రదాయాలు కూడా ఉన్నాయన్నారు. వాటన్నింటినిపై విద్యార్థులకు చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరం పిల్లలకు ఇది ఎంతో అవసరం అన్నారు.

ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు



సత్యసాయి వేషధారణలో ఉన్న ప్రసాదరావుతో వాకర్స్ సంఘ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నాలుగు వరుసల రహదారికి ఆనుకుని ఉన్న పోర్టు స్టేడియంలో వాకర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యసాయిబాబా వేషధారణలో సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రసాదరావు ఆకట్టుకున్నారు. కీర్తనలు ఆలపించి సత్యసాయి బోధనలు వినిపించి మిఠాయిలు పంపిణీ చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని సత్యసాయి మందిరంలో వేడుకలు జరిగాయి. ఉపన్యాసాలు, ప్రవచనాలు, మంచి సూక్తులు, సాయిబాబా ఆశయాలను వివరించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధరావు మాస్టారు, కొణతాల జోగి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాప్స్‌లో రిజర్వేషన్ శాతం పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):గీత కార్మికులకు వైన్‌షాప్స్ 15 నుంచి 20 శాతం పెంచాలని ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణను గౌడశెట్టిపల్లి సంఘం నాయకులు కోరారు. శనివారం నగరానికి వచ్చిన ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గీతా కార్మిక సమస్యలను చర్చించారు. ఆయనను కలిసినవారిలో ప్రొఫెసర్ ఎం.వివేకానందమూర్తి, జి.మధు, ఆర్.కృష్ణగౌడ్, పి.ప్రసాద్, ఎస్.శ్రీనివాస్, పి.రాంబాబు తదితరులు ఉన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయానికి డిప్యుటేషన్‌పై ఏఈ బదిలీ

జగదాంబ కూడలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సింహాచలం దేవస్థానం అసిస్టెంట్ ఇంజనీరు కె.సూర్యనారాయణ మూర్తిని కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. దేవాదాయశాఖ కమిషనర్ నుంచి జిల్లా దేవాదాయశాఖ అధికారులకు ఇటీవల ఉత్తర్వులు జారీ అయ్యాయి. మార్గశిర మాసోత్సవాల నిర్వహణ కోసం గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈని బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

150 మందికి కంటి వైద్య పరీక్షలు

జగదాంబ కూడలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ శనివారం లక్ష్మీటాకీస్ వద్ద శెట్టిబలిజ సామాజిక భవనంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వన్‌టౌన్ సీఐ దేముడుబాబు ప్రారంభించారు. జర్నలిస్ట్ సంఘం పేదల కోసం ఇలాంటి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ అన్నారు. వైద్యులు, సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం ఆయనతో పాటు సమీప ప్రాంతాల నుంచి వచ్చిన 150 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దృష్టి సమస్యలున్నవారికి శంకర్‌ఫౌండేషన్ ద్వారా శస్త్రచికిత్సలు చేయిస్తామని జర్నలిస్ట్ సంఘం ప్రతినిధులు కీర్తన్, అర్జున తెలిపారు.

'సమస్యలపై ఉద్యమించాలి'

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): యువకులైన క్రైస్తవ నాయకులు సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవడం హర్షణీయమని, నేడు ఈ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై చట్టపరంగా ఉద్యమించాలని బిషప్ డాక్టర్ ఎంఏ పాల్ పిలుపునిచ్చారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో క్రిస్టియన్ మైనారిటీ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవులకు అవసరమైన వసతుల కోసం పోరాడాలన్నారు. సీఎంసీ చైర్మన్ ఎం.సుధాకర్, క్రిస్టియన్ మైనార్టీ కౌన్సిల్ వైస్ చైర్మన్ కర్రి ఈశ్వర్ డానియల్, సంస్థ ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్, ఎద్దుల బాలరాజు, జనరల్ సెక్రటరీ జిమ్స్ వీకె కుంపట్ల, జాయింట్ సెక్రటరీ విజయదాస్, ట్రెజరర్ లాస్య మోజెస్ డేవిడ్, జాయింట్ ట్రెజరర్ అమోజాస్ ప్రకాష్, సీఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలి: జేవీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): దేశ సంపద సృష్టికర్తలమైన మనం ఉచిత పథకాల కోసం పాకులాడకుండా సంపదలో రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం పోరాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో 'కులగణన సామాజిక న్యాయం' అనే అంశంపై శనివారం నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అంబానీ, ఆదానీలు సంపద సృష్టికర్తలు కాదన్నారు. పాలకవర్గాలు అధికారం కోసం మోసాలు చేస్తూనే ఉన్నాయని, మన నోరు మూయించడానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మనకు రావాల్సిన వాటాను పొందడం హక్కుగా భావించాలన్నారు. సీపీఎం నాయకులు గంగారావు, సీనియర్ నాయకులు పి.శ్రీనివాస్, బి.కళ్యాణిరావు, జె.వి. ప్రభాకర్ తదితరులు మాట్లాడారు.

పుస్తక పఠనంతో భాషా నైపుణ్యం మెరుగు: ఎంపీ



పుస్తక ప్రదర్శన శాలలో నిర్వాహకులతో సంభాషిస్తున్న ఎంపీ శ్రీభరత్

మహారాణిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పుస్తకాలు మన ఊహాశక్తిని పెంపొందిస్తాయని మనస్సు ఏకాగ్రతగా ఉండేందుకు సహాయపడతాయని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు మహారాణిపేట పరిధిలోని హవామహల్‌లో కథా వేదికల రచయిత సమక్షంలో 5వ వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్‌ను ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుస్తక పఠనం ప్రాముఖ్యతను పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలో పాఠకులకు సాహిత్య సంస్కృతిని అందుబాటులోకి తీసుకు రావటాన్ని అభినందించారు. పుస్తక పఠనం కథలపై ఆసక్తి పెంచుతుందని, కొత్త ప్రపంచాన్ని ఊహించేందుకు తోడ్పడుతుందన్నారు. ఒంటరిగా ఉన్నప్పుడు తోడుగా నిలుస్తుందన్నారు. భాషా నైపుణ్యం పెంపొందించేందుకు పుస్తకాలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. పిల్లలను కథల ప్రపంచాన్ని అన్వేషించాలని ఎంపీ ప్రోత్సహించారు. రెండు రోజులు నిర్వహించే ఉత్సవంలో క్రియేటివ్ రైటింగ్ వర్క్ షాపులు, కథా విన్యాసాలు, నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళలు పాల్గొన్నారు.

'సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేయాలి'

సీతంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విశాఖ పర్యటనకు ఈ నెల 29న వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకుంటూ, భారత ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, అయోధ్య రామ్‌లు తెలిపారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పైవిధంగా తీర్మానం చేశారు. 29న వేలాది మంది ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు వెళ్లాలని, 28న ఉదయం 8 గంటల నుంచి 36 గంటల పాటు వందలాది మంది కార్మికులు నిరాహార దీక్షలకు కూర్చుంటామని అయోధ్య రామ్ తెలిపారు. వేలాది మంది ఉద్యోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్మన్నపాలెం కూడలిలో ధర్నా చేయబోతున్నారన్నారు. ఆదివారం ఉదయం నుంచి గాజువాకలో మహా ప్రదర్శన ప్రారంభమై కొత్త గాజువాక, పాత గాజువాక ప్రాంతం మొత్తం ప్రదర్శన చేస్తామన్నారు.

ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటా: విష్ణుకుమార్‌రాజు



ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఎన్ఎంయుఏ ప్రతినిధులు

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భరోసా ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రవాణా మంత్రిని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరడంతో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయుఏ) ఆయనను అభినందించింది. అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని శనివారం విశాఖ వచ్చిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు సంఘ నాయకులు ఎయిర్ పోర్ట్ వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అసోసియేషన్ నాయకులు ఎ.కె. శివాజీ, పిళ్లా శంకరరావు, కెఎస్ఎన్ మూర్తి, నాయుడు, ఈశ్వరరావు, పి.జి.పతి తదితరులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, స్థాయి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మెట్టు రోడ్డులో ఆక్రమణల తొలగింపు

కంచరపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం మెట్టు నుంచి ఆర్పీపేట రైల్వే గేటు వరకు గల ప్రధాన రోడ్డులో చిరువర్తకులు, తోపుడు బళ్లతో ఆక్రమణలు పెరిగిన నేపథ్యంలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. సమీపంలో మూడు పాఠశాలల విద్యార్థులు, వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో శనివారం ఆంధ్రజ్యోతిలో కంచరపాలెం మెట్టు వద్ద నిత్యం ట్రాఫిక్ అవస్థలే.. అన్న కథనానికి సంబంధిత వార్డు టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు మజ్జి గోవింద్ రాజు, బి.సత్యబాబు సిబ్బందితో ఆక్రమణలను తొలగించారు. సర్వీస్ రోడ్డుకు ఇరుపక్కలా ఉండే చిరు దుకాణాలు, తోపుడు బళ్లను తీయించి వేయడంతో పాదచారులు, విద్యార్థులకు రాకపోకల ఇబ్బంది లేకుండా చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు.

సాగర తీరంలో గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు



ఉత్సవ ప్రారంభ సూచికగా గిరిజన సంప్రదాయ థింసా నృత్య ప్రదర్శన

మహారాణిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డులో గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. బీచ్‌రోడ్డులోని విష్ణుప్రియా ఫంక్షన్ హాల్ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక శిక్షణ విభాగం ఆధ్వర్యంలో స్వాభిమాన్ ఉత్సవాలను రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన ఉత్పత్తుల పేరుతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేశారు. గిరిజనులు తయారు చేసిన తేనెబొమ్మలు, అరకు కాఫీ, గిరిజనుల ఆహార ఉత్పత్తులు, వివిధ రకాల వస్తువులతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. వీటి అమ్మకాలు సైతం నిర్వహిస్తున్నారు. గిరిజనుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం నుంచి ఈ నెల 26 వరకు ఎగ్జిబిషన్ ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

నిఫ్ట్ కేంద్రంలో ప్రవేశాలకు ఆహ్వానం



వివరాలు వెల్లడిస్తున్న డా.ఎం.అన్నాజీ శర్మ

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) హైదరాబాద్ కేంద్రంలో 2025 జులై నుంచి ప్రవేశాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని క్యాంపస్ అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.ఎం.అన్నాజీ శర్మ తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రధాన సంస్థ నిఫ్ట్ సొంత ఐఐటీలు, ఐఐఎంల వంటి డిగ్రీలను ప్రదానం చేస్తుందన్నారు. డిజైన్, మేనేజ్‌మెంట్, టెక్నాలజీ ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌గా ఆవిర్భవించిందన్నారు. గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ తదితర కోర్సులు అందిస్తుందన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఫ్యాషన్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అర్హులుగా పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రవేశాల క్యాలెండర్ 2025 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈ నెల 20న ప్రారంభమయ్యాయని, గడువు 2025 జనవరి 6 వరకు ఉందన్నారు. అన్ని యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లకు లిఖితపూర్వక ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 9న జరుగుతుందన్నారు. తుది ఫలితాల ప్రకటన, ఆన్‌లైన్ సీట్ల కేటాయింపు ఏప్రిల్ చివరి వారంలో ఉంటాయన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐఎఫ్‌టీ.ఏసీ.ఇన్/అడ్మిషన్ మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జాయింట్ డైరెక్టర్ అవినాష్, అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్ పాల్గొన్నారు.

ఈతలపాక సుజాతకు సత్కారం



సుజాతను సత్కరిస్తున్న నాయకులు

అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఈతలపాక సుజాతను కైలాసపురంలో ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఎం.ఆనంద్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నామినేటెడ్ పదవుల్లో అందరికీ సమన్యాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. నాయకులు కె.ఈశ్వరరావు, కె.అచ్చిబాబు, ఇ.శ్యామ్‌సుందర్, జి.గంగరాజు, ఎం. అప్పారావు, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, నూకరాజు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి ఓవరాల్ విజేతలు విశాఖ



పతకాలు, జ్ఞాపికలతో బాక్సింగ్ విజేతలు

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నీలో విశాఖ బాలుర, బాలికల జట్లు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. మచిలీపట్నంలో జరిగిన అండర్-17 బాలికల విభాగంలో క్రీడాకారిణులు 13 స్వర్ణ, ఒక రజత, ఒక కాంస్య పతకంతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకోగా బాలురు విభాగంలో బాక్సర్లు తొమ్మిది స్వర్ణ, ఒక రజత, మూడు కాంస్య పతకాలతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో క్రీడాకారులు అద్భుతంగా రాణించి పది స్వర్ణ పతకాలు, ఒక రజత పతకంతో ఓవరాల్ చాంపియన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను సొంతం చేసుకున్న క్రీడాకారులను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి దేముడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు అభినందించారు.

ఘనంగా మహిళా కళాశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల 49వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల ముందుగా కళాశాల వ్యవస్థాపకులు సిరవరపు సూర్యారావు చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వార్షిక సంవత్సరంలో విద్యార్థినుల ప్రగతిని వివరించారు. ఈ కాలేజీలో చదివిన అనేక మంది ఉన్నత స్థాయిలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో చూపిన ప్రతిభను నిరూపించుకోవడానికి ఇది వేదికగా నిలుస్తుందన్నారు. అనంతరం అకడమిక్, క్రీడలు, సామాజిక సేవ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు పతకాలు అందజేసి అభినందించారు. విద్యార్థి సంఘ నూతన కార్యవర్గ ప్రతినిధుల పేర్లను కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ ఆర్.కిరణ్మయి ప్రకటించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, కో-ఆర్డినేటర్ బి.సంతోషి అనూష, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారం లేని గిరిజన స్వాభిమాన ఉత్సవం

... 5వ పేజీ తరువాయి

నిర్వహించలేదు. కనీసం మీడియాకు కూడా సమాచారం లేదు. బీచ్ రోడ్డులో శని, ఆదివారాల్లో ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా జనాలు భారీగా హాజరు కావడం రివాజు కాబట్టి, నృత్యాలు చూడడానికి, అక్కడే అమ్మేవి కొనడానికి అంతా అటు వైపు వెళ్లారు. అధికారికంగా కార్యక్రమాన్ని ఎవరూ అడ్రస్ చేయలేదు. విశాఖపట్నం వంటి నగరంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి, ఎవరినీ పిలవకపోవడం చూస్తుంటే ఏపీటీఆర్ఐ వ్యవహారాలపై ఎవరూ దృష్టి పెట్టడం లేదని తెలుస్తోంది.

ఉత్తరంలో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

కంచరపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గంలో జీవీఎంసీ 48వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు జోరుగా, ఉత్సాహంగా జరుగుతోంది. వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు గొర్లె అప్పారావు ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2,400 మందికి సభ్యత్వాలు ఇచ్చారు. నెల రోజుల నుంచి కొండవాలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వార్డు పరిధి జైభారత్ నగర్, శ్రీనివాస నగర్, బాపూజీనగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్లె అప్పారావు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదు అన్ని వర్గాల వారికి భరోసా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు కడుముల దామోదరావు, సత్యాడ అప్పారావు, జయశ్రీ, సరోజినీ, వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఫోన్ అడిక్షన్

... 5వ పేజీ తరువాయి

భవిష్యత్తులో సెల్‌ఫోన్ అడిక్షన్‌లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. సెల్‌ఫోన్ స్ర్కీన్‌ను పదే పదే టచ్ చేయడం వల్ల నిద్రలో కూడా పిల్లలు చేతిని అలా ఆడిస్తూనే ఉంటారని, మెదడుపై తీవ్ర ప్రభావాన్ని చూపి మానసిక సమస్యలకు దారితీయవచ్చునని హెచ్చరిస్తున్నారు.

ఫోన్‌లోనే ఆనందాన్ని వెతుక్కుంటూ..

ఒకప్పుడు పిల్లలు బయట అనేక రకాల ఆటలు ఆడుకునేవాళ్లు. కానీ, పట్టణీకరణ, స్కూల్స్‌లో గ్రౌండ్స్ లేకపోవడంతో క్రీడలకు దూరంగా ఉండిపోతున్నారు. ఇళ్లల్లోనే గంటల తరబడి ఉంటున్న పిల్లలు ఆనందం కోసం ఫోన్, ట్యాబ్ ఎక్కువసేపు వాడుతున్నారు. చిన్న వయసులో గేమ్స్, ఆటలు వీడియోలు చూడడం ద్వారా కోరుకునే ఆనందం వయసు పెరుగుతున్న కొద్దీ రకరకాలుగా మార్పు చెందే ప్రమాదం ఉంది. చిన్న వయసులోనే పోర్న్ చూడడం, బెట్టింగ్, పేకాట వంటివి ఆడడం ద్వారా జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇటువంటి కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

అనారోగ్య సమస్యలు..

ఫోన్ అధికంగా వినియోగించే చిన్నారుల్లో సోషలైజేషన్ పూర్తిగా దెబ్బతింటుంది. దీనివల్ల పిల్లలు అన్ని విషయాల్లోనూ వెనుకబడిపోతారు. ఏకాగ్రత లోపిస్తుంది. సెల్‌ఫోన్ రేడియేషన్ వల్ల పలు ఇబ్బందులు ఎదురుకావచ్చు. యూవీ కిరణాలు పిల్లల కళ్లను దెబ్బతీస్తాయి. కంటిలోని సున్నితమైన రెటీనాపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ స్క్రీన్ వెలుతురుతో కంటి చూపు క్రమంగా తగ్గుతుంది. కొందరు చిన్నారులు ఫోన్‌తో ఎక్కువ సమయం గడపడం వల్ల మాటలు కూడా మరిచిపోతున్నారని, తల్లిదండ్రులు దీనిని గుర్తించలేకపోతున్నారని నిపుణులు చెబుతున్నారు. అదే పనిగా కూర్చుని ఫోన్ చూడడం వల్ల వెన్ను సంబంధిత సమస్యలు, ఒబెసిటీ ఇబ్బందులు వేధిస్తాయి. ఇంకా గందరగోళం, ఆలోచనా శక్తి తగ్గడం వంటి సమస్యలు కూడా వస్తాయి. తెలివితేటలు మందగించవచ్చు. 13 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్కులు సెల్‌ఫోన్ అతి వినియోగంతో డిప్రెషన్, తీవ్రమైన ఒత్తిడి వంటి వాటితో ఇబ్బందిపడుతున్నారు. ఈ వయసువారు ఎక్కువగా గేమ్స్ ఆడడంతోపాటు చూడకూడని వెబ్‌సైట్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు పలు అధ్యయనాలు వెల్లడించాయి.

బయటపడే మార్గాలు..

పిల్లలు ఉన్నప్పుడు తల్లిదండ్రులు కూడా అత్యవసరమైతే తప్ప ఫోన్లకు దూరంగా ఉండాలి. ఏవైనా బొమ్మలు కొనిచ్చి వాటితో ఆడుకునేలా చేయడం ద్వారా పిల్లలు అన్నం తినేలా చేయవచ్చు. సెల్‌ఫోన్‌లోనే ఆనందం దొరుకుతుందనే భావనను పిల్లల నుంచి బయటకు తీసేయాలి. ఆ ఆనందాన్ని వాళ్లకు బయట లభించేలా చేయాలి. ఇందుకోసం మైదానాలకు తీసుకువెళ్లి ఆడించడం, డ్యాన్స్, యోగా వంటి తరగతుల్లో చేర్పించడం చేయాలి. పిల్లలను శారీరక శ్రమ కలిగించే కార్యక్రమాల్లో భాగం చేయడం ద్వారా మాత్రమే ఈ తరహా అలవాట్లకు దూరంగా ఉంచేందుకు అవకాశం ఉంటుంది.

పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే

చిన్నారుల సెల్‌ఫోన్ వినియోగం అసాధారణ రీతిలో పెరిగింది. ఏడాది నుంచి ఆరేళ్ల పిల్లల వరకూ అన్నం తినాలంటే తప్పనిసరిగా ఫోన్ ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. పదేళ్ల వయసు వచ్చేసరికి పిల్లల్లో ఫోన్ వినియోగం వ్యసనంగా మారుతోంది. అలవాటు పరిధి దాటితే ఎవరూ చెప్పినా ప్రయోజనం ఉండదు. కొన్నిసార్లు మందులు వినియోగించి మాన్పించే స్థాయికి కూడా పిల్లలు వెళ్లిపోతారు. మానసిక రోగాలకు ఈ అలవాటు కారణం అవుతుంది. దీనికి బాధ్యత తల్లిదండ్రులే వహించాలి. వీటి నుంచి బయటపడే మార్గాలను వారే చూడాలి. మైదానాలకు తీసుకువెళ్లడం, ఆటల్లో భాగస్వామ్యం చేయడం, మ్యూజిక్, యోగా, డ్యాన్స్ వంటి కోర్సుల్లో చేర్పించడం ద్వారా సెల్‌ఫోన్‌కు దూరం చేయవచ్చు. అలా చేస్తే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారు.

- డాక్టర్ జి.భాగ్యారావు
మానసిక వైద్య నిపుణులు

భూ విలువల పెంపుపై కసరత్తు

... 5వ పేజీ తరువాయి

ఉన్నాయి. ఎండాడ, రుషికొండ, మధురవాడ, ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి...ఇలా శివారు ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఉన్నచోట కొత్త వెంచర్లు వస్తున్నాయి. అక్కడ రేట్లు పెరిగాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్నారు. ప్రభుత్వం కోరితే నగరంలో భూముల ధరలు 20 శాతం వరకు, శివార్లలో 30 నుంచి 40 శాతం వరకు పెంచుతూ ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంది. ఈ ధరలను ప్రభుత్వానికి పంపే ముందు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఉండే కమిటీలో జీవీఎంసీ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈఓ, మండల తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ తదితరులు చర్చించి రేటు నిర్ణయిస్తారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. నగరంలో ఫ్లాట్ల ధరలకు వస్తే నిర్మాణ వ్యయం పెరగడంతో చ.అ. రేటు పెంచి విక్రయిస్తున్నారు. ఫ్లాట్ల మార్కెట్ విలువ కూడా పెంచే అవకాశం ఉంది.

అభ్యంతరాలకు ఆహ్వానం

జిల్లాలో చాలాచోట్ల అనుకోకుండా కొన్ని తప్పులు దొర్లాయి. నివాసం ఉండే ప్రాంతాలు వాణిజ్య ప్రాంతాలు పుస్తకాల్లో నమోదు చేశారు. దానివల్ల అక్కడి రేటు, పన్నులు అధికంగా ఉంటాయి. అలాంటివి ఏమైనా ఉంటే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, సరిచేయాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖను ఆదేశించింది. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు తెలిపారు.

హౌసింగ్‌కు ఇసుక కొరత

... 5వ పేజీ తరువాయి

మాత్రమే వస్తున్నాయి. నాగావళి నదిలో ఇసుకను ఎక్కువగా సంబంధిత కాంట్రాక్టరు ప్రైవేటు అవసరాలకు కేటాయిస్తున్నారు. గృహ నిర్మాణాలకు సరిపడా ఇసుక ఇవ్వడం లేదనే వాదన వినిపిస్తోంది. మొత్తం 65 లేఅవుట్‌లలో 1,30,598 ఇళ్లు మంజూరుకాగా 25,086 పూర్తయ్యాయి. మరో 6,338 ఇప్పటివరకూ ప్రారంభం కాలేదు. వచ్చే నెలాఖరుకల్లా తొమ్మిది వేల ఇళ్లు పూర్తిచేయడంతోపాటు, మిగిలిన ఇళ్లకు సంబంధించి నిర్మాణాలు వేగవంతం కావాలంటే రోజుకు కనీసం 750 టన్నుల ఇసుక అవసరం. ఇంకా కూలీల సంఖ్య పెంచితే రోజుకు 1,000 టన్నులు కావాలని అధికారులను కాంట్రాక్టర్లు కోరుతున్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న 250 నుంచి 300 టన్నుల ఇసుక ఏ మూలకూ సరిపోవడం లేదని చెబుతున్నారు. ఇలాగైతే అధికారులు ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయడం అంత సులువుకాదని కాంట్రాక్టర్లు అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఒక రీచ్ పూర్తిగా విశాఖపట్నంలో గృహ నిర్మాణాలకు కేటాయించాలని ఆ జిల్లా యంత్రాంగం ద్వారా కాంట్రాక్టర్‌ను కోరాలని అధికారులు నిర్ణయించారు. ఇసుక కొరత నిర్మాణాలకు ఇబ్బందిగా మారిందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుతానికి రోజుకు 750 టన్నులు సరఫరా చేసేలా కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్నామన్నారు.

15,287

... 5వ పేజీ తరువాయి

లేదా ఆఫ్‌లైన్‌లో అయితే సంబంధిత ఓటరు నమోదు అధికారి, సహాయ నమోదు అధికారికి నిర్ణీత దరఖాస్తు ఫారంలో అందజేయాలని సూచించారు. ఇంకా కొత్తగా ఓటరుగా నమోదుకు లేదా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని ఉపాధ్యాయులు వచ్చే నెల తొమ్మిదో తేదీలోగా తమ దరఖాస్తులు అందజేయవచ్చునన్నారు. ఈనెల ఒకటో తేదీ నాటికి ఆరేళ్ల ముందు మాధ్యమిక పాఠశాలలకు తక్కువకాని విద్యా సంస్థలో కనీసం మూడేళ్లపాటు బోధనానుభవం ఉండాలని, అందుకు సంబంధించిన ధ్రువీకరణపత్రం, ఇతర డాక్యుమెంట్లు అంటే నివాస ధ్రువపత్రం, పాస్ పోర్టు ఫొటో జతచేసి ఫారం-19 సమర్పించాలన్నారు. కాగా అభ్యంతరాలు పరిష్కరించి వచ్చే నెల 30న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

3 ఇసుక యార్డులు

... 5వ పేజీ తరువాయి

టెండర్లు ఆహ్వానించింది. గాజువాకకు 19 దరఖాస్తులు రాగా...గుంటూరుకు చెందిన నాగేంద్ర ఇన్‌ఫ్రా సంస్థ దరఖాస్తు మాత్రమే సాంకేతికంగా అర్హత సాధించింది. అలాగే ముడసర్లోవలో స్టాకు పాయింట్ నిర్వహణకు 17 దరఖాస్తులు రాగా ఎనిమిది సంస్థలు అర్హత సాధించగా వారి నుంచి లాటరీ ద్వారా గుంటూరుకు చెందిన నన్నపనేని ఎర్త్ మూవర్స్ సంస్థను ఎంపిక చేశారు. భీమిలిలో పాయింట్ నిర్వహణకు 13 సంస్థలు దరఖాస్తు చేయగా రాజమండ్రికి చెందిన ఎస్ఐఎస్ఎస్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థ అర్హత సాధించింది. పాయింట్ నిర్వహణకు నాలుగు ఎకరాలు అవసరం. దానిని లీజుకు తీసుకోవాల్సి ఉంటుంది. టెండర్ల దాఖలుకు రూ.రెండు కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉండడం, సాలీనా రూ.రెండు కోట్ల టర్నోవర్‌తోపాటు ఏటా కనీసం రూ.కోటి విలువైన పనులు చేసి ఉండాలన్న నిబంధన పెట్టారు. అలాగే స్టాకు యార్డుగా గుర్తించే భూమి ప్రధాన రహదారికి ఆనుకుని లేదా సమీపంలో ఉండాలని నిబంధన ఉంది.

స్టాకు పాయింట్లలో 10 వేల టన్నుల నిల్వలు

ప్రతి స్టాకు పాయింట్‌లో కనీసం పది వేల టన్నుల ఇసుక నిల్వ ఉండేలా కాంట్రాక్టు పొందిన సంస్థ చూసుకోవాలి. శ్రీకాకుళం, రాజమండ్రి నుంచి ఇసుక తీసుకువచ్చేందుకు ఈ సంస్థలకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది. ప్రత్యేకించి రీచ్‌లు కేటాయించే అవకాశం ఉంది. నగరంలో చిన్నపాటి నిర్మాణదారులు, ఇళ్ల మరమ్మతులు చేసుకునే వారికి ఇసుక సరఫరా చేసేందుకు ఈ స్టాకు పాయింట్లు ఏర్పాటుచేస్తున్నారు. వీటి నుంచి నగరంలో ఏమూలకైనా గరిష్ఠంగా 20 టన్నుల ఇసుక విక్రయిస్తారు. ఒకటి, రెండు టన్నులు కూడా కొనుగోలు చేయవచ్చు. కాగా ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ఇసుక విక్రయాలు చేపట్టాల్సి ఉంటుందని గనుల శాఖ ఏడీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. అంతకు మించి ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మూడు సంస్థల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించి నిబంధనలు ఉల్లంఘిస్తే కాంట్రాక్టు రద్దు చేస్తామన్నారు.

గాజువాక పాయింట్ ఎంపికపై ఆరోపణలు

గాజువాకలో బీహెచ్‌పీవీ వద్ద స్టాకు పాయింట్ ఏర్పాటుకు గుంటూరుకు చెందిన ఒక సంస్థకు అవకాశం ఇచ్చారు. అయితే ఆ పాయింట్ కోసం మరొకరు కూడా పోటీ పడ్డారు. ఆయన ఏడెకరాలు స్థలం చూపించినా కాదని గుంటూరుకు చెందిన కంపెనీని ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా ఒక సంస్థ మాత్రమే భూమి చూపించిందన్నారు. అందువల్ల ఆ సంస్థ దరఖాస్తు మాత్రమే సాంకేతిక బిడ్డింగ్‌లో నిలబడిందన్నారు.

☛ సంక్షిప్తంగా..

మహారాష్ట్రలో బీజేపీది చారిత్రక విజయం

» మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్సీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తాను ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించిన అల్గె ప్రాంతంలోని లాతూర్, బీడ్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో వంద శాతం బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో ఇచ్చిన ఈ తీర్పుతో భారతదేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు



ఆరిలోవ, నవంబరు 23 : (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ బీటీఆర్ నగర్ రోడ్డులో గల సత్యసాయిబాబా మందిరంలో శనివారం భగవాన్ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో సాయి భక్తులు విచ్చేయగా, వారి మధ్య ఆలయ నిర్వాహకులు కేక్‌ను కట్ చేశారు. అనంతరం సాయిబాబాకు వివిధ రకాల పుష్పాలతో పూజలు చేశారు.

ఉమామహేశ్వరరావుకు ఆర్యభట్ట ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు



ఉమామహేశ్వరరావును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ విజయబాబు

మద్దిలపాలెం, నవంబరు 23 : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంస్కృతం అధ్యాపకుడు పోల ఉమామహేశ్వరరావుకు నీతిఆయోగ్ ఇండియా, వెల్‌రెడ్ ఫౌండేషన్ ప్రదానం చేసే ఆర్యభట్ట ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు లభించింది. ఈ నెల 21న నిర్వహించిన జాతీయ స్థాయి వర్చువల్ కార్యక్రమంలో వెల్‌రెడ్ ఫౌండేషన్ ఇండియా డైరెక్టర్ రస్ బిహారీ కాయేటి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ విజయబాబు ఉమామహేశ్వరరావుకు అభినంది మాట్లాడారు. విద్యారంగంలో ఉమామహేశ్వరరావు విద్యారంగంలో చేసిన దీర్ఘకాలిక కృషికి అవార్డు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **మెకానిక్ రాఖీ:** మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)

● **దేవకీనందన వాసుదేవ:** జగదాంబ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)

● **జీబ్రా:** శారద, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), తాతా (తగరపువలస)

● **కంగువా:** సంగం, రమాదేవి, శ్రీరామ, కామేశ్వరి, మౌర్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక)

● **లక్ష్మీభాస్కర్:** వెంకటేశ్వర

● **అమరన్:** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 54, టమాటా 36, వంకాయలు (తెలుపు)32, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 34, పచ్చిమిర్చి 32, కాకరకాయలు 38, బీరకాయలు 34, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 38, క్యాబేజి 34, క్యారెట్ 72 దొండకాయలు 34, బంగాళ దుంపలు 40, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 62, పొటల్స్ 50, కీర దోస 26, క్యాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడ దుంపలు 34, కంద 66, దేముడు చిక్కుడు 68, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)
(వంద - రూ.లలో)

విశాఖపట్నం	580
విజయనగరం	584
శ్రీకాకుళం	584

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

ప్రపంచ దేశాలు గర్వించదగిన నేత మోదీ

» జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం

» విశాఖలో 'పవర్ విత్ ఇన్' పుస్తకం ఆవిష్కరణ



'పవర్‌విత్ ఇన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు బాలసుబ్రహ్మణ్యం, ఎన్ఎంసీ సభ్యుడు డా.సంతోష్‌కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యకర్త రవికుమార్ అయ్యర్, డాక్టర్ సోమరాజు

మద్దిలపాలెం , నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలు గర్వించదగిన నాయకుడు భారత్ ప్రధాని నరేంద్రమోదీ అని జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన రాసిన 'పవర్‌విత్ ఇన్' పుస్తకాన్ని శనివారం ఏయూ వైవీఎస్ ఆడిటోరియంలో గ్లోబల్ ఇల్యూమిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ యాభై ఏళ్ల ప్రజా జీవితంలో భాగస్వాములైపోయారన్నారు. భారత దేశానికి విజ్ఞాన సంపదైన మోదీ గురించి ప్రపంచ దేశాల ప్రజలు తెలుసుకోవడానికి పవర్‌విత్ ఇన్ పుస్తకం రాశానన్నారు. త్వరలోనే పుస్తకాన్ని హిందీలో ముద్రిస్తామని చెప్పారు. జాతీయ మెడికల్ కమిషన్ సభ్యుడు డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి మోదీ నాయకత్వం అవసరమన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యకర్త రవికుమార్ అయ్యర్ మాట్లాడుతూ మోదీ దృఢమైన నాయకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీఎన్ మాధవ్, మేడపాటి రవీంద్ర, డాక్టర్ ఉదయ్, ఏయూ ఫైనాన్స్ అధికారి సూర్యారావు, డాక్టర్ సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.



సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ శశిభూషణరావు

జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) :ఆంధ్రా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇన్‌క్లూజన్ 2024 డిసెంబరు 3, 4 తేదీల్లో 'చేర్పు దిశగా వికలాంగులకు సాధికారిత' అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించనున్నారు. శనివారం ఈ సెమినార్ బ్రోచర్‌ను ఏయూ వీసీ జి.శశిభూషణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు, అవకాశాలు, ప్రత్యేకించి వికలాంగులకు అందుబాటులో ఉండేలా సమ్మిళిత సమాజాన్ని సృష్టించడం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా రిలేషన్స్ డైరెక్టర్ చల్లా రామకృష్ణ, అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఈశ్వర్‌కుమార్, యూజీ ఎగ్జామినేషన్స్ డీన్ నానాజీ, సెమినార్ డైరెక్టర్ పి.సుబ్బారావు డాక్టర్ బాబావలి, శివరామకృష్ణ, శాంతారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎం అప్పలనాయుడు

బస్సులన్నీ మంచి కండిషన్‌తో ఉండాలి

» ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు

ద్వారకా బస్‌స్టేషన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజియన్ చెందిన అన్ని బస్సులు మంచి కండిషన్‌తో ఉండాలని, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సులన్నీ శత శాతం కండిషన్‌తో నడిచేలా చూడాలని రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు గ్యారేజీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, మెకానిక్‌లకు ఆదేశించారు. ద్వారకా కాంప్లెక్స్‌లోని రీజనల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ఆయన గ్యారేజీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమలై, పంచారామాలు, పంచవైష్ణవ క్షేత్రాలకు రాకపోకలు సాగించే బస్సులు సాంకేతిక లోపాలతో మార్గమధ్యంలో నిలిచిపోకుండా చూడాలని సూచించారు. ప్రయాణికుల నమ్మకమే ఆర్టీసీ మనుగడ అని అన్నారు. దీనిని నిలబెట్టుకునేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు.

వైద్యురాలిపై దాడి ఘటనలో ముగ్గురి అరెస్టు

గోపాలపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వైద్యురాలిపై దాడి ఘటనలో గోపాలపట్నం పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గోపాలపట్నం సీఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 15న రాత్రి విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై ఓ రోగి కుటుంబికులు విధులకు ఆటకం కలిగించడంతో పాటు ఆమెపై దాడి చేసిన ఘటనపై ఆస్పత్రి వైద్యురాలు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రి సిబ్బందిని, రోగుల్ని విచారించడంతో పాటు సీసీ ఫుటేజీలను పరిశీలించి సుమారు ఐదురోజులు దర్యాప్తు చేపట్టిన తరువాత వైద్యురాలిపై దాడి జరిగినట్లు నిర్ధారించుకున్నారు. వైద్యురాలిపై దాడికి పాల్పడిన రామ్ ప్రసాద్, ఆదిలక్ష్మి, నాగరాజుల్ని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బుచ్చిరాజుపాలెంలో మూడు ఇళ్లలో చోరీలు

» 15 తులాల బంగారం, రూ.7 లక్షలు అపహరణ

మర్రిపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ఎయిర్‌పోర్ట్ క్రైం పోలీసుస్టేషన్ పరిధి బుచ్చిరాజుపాలెం గవరవీధిలోని మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడి బంగారం, నగదు అపహరించారు. ఈ ఘటనకు సంబంధించి వెస్ట్ సబ్‌డివిజన్ క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

బుచ్చిరాజుపాలెం గవరవీధి రైల్వేట్రాక్ సమీపంలోని మూడంతస్తుల భవనంలో వానపల్లి పోతురాజు, గంగాయమ్మ వృద్ధ దంపతులు నివాసముంటున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వారు ఇంటికి తాళం వేసి నర్సీపట్నం వెళ్లారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి దొంగలు తలుపులు విరగ్గొట్టి ఇంట్లో ఉన్న నగదు, బంగారం కాజేశారు. చోరులు అదే ఇంట్లో కింద పోర్షన్‌లో కూడా ప్రవేశించి వెండి వస్తువులు దోచుకున్నారు. అనంతరం ఇంటి వెనుక ఉన్న గ్రూప్‌హౌస్ వద్దకు వెళ్లి కింద పోర్షన్‌లో ఎవరూ లేకపోవడం గమనించి తలుపు గొళ్లెం విరగ్గొట్టి పడకగదిలోకి ప్రవేశించారు. బీరువాలో దాచిన నగదు, బంగారం దోచుకెళ్లారు. ఆ ఇంట్లో ఒక గదిలో కట్టేసి ఉన్న కుక్క అరుస్తుండడంతో ఆ గదికి గడియ పెట్టేసి అక్కడ నుంచి పరారయ్యారు. దొంగతనం జరిగిందని ఉదయాన్నే గుర్తించిన స్థానికులు ఇళ్ల యజమానులకు సమాచారం అందించగా, వారు ఎయిర్‌పోర్ట్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



చోరులు విరగ్గొట్టిన బీరువా



మరో ఇంట్లో చెల్లాచెదురుగా పడేసిన సామగ్రి

వెస్ట్ సబ్‌డివిజన్ క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీమ్ సిబ్బంది వేలిముద్రలు సేకరించారు.

ఇళ్ల యజమానులు పోతురాజు గంగాయమ్మ తమ ఇంట్లో 15 తులాల బంగారం, రూ.7 లక్షలు పోయినట్టు ఫిర్యాదు చేయగా, గ్రూప్‌హౌస్‌లో నివాసముంటున్న ధనాల సత్యవతి తమ ఇంట్లో అరతులం బంగారం, 18 తులాల వెండి పోయినట్లు పోలీసులకు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

అదానీతో ఒప్పందాలు రద్దు చేయాలి

» సీపీఎం ఆందోళన



అదానీ ఫ్లెక్సీ దహనం చేస్తున్న సీపీఎం నేతలు

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో రూ.2029 కోట్ల భారీ ముడుపులు అధికార, ప్రతిపక్ష పార్టీలకు ముట్టజెప్పినట్టు అమెరికా తూర్పు న్యూయార్క్ కోర్టు తెలియజేసిందని, తక్షణమే అదానీ సంస్థతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని నిరసన చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అదానీ బ్యానర్‌ను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అదానీ డిస్కంలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసి స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలన్నారు. గౌతమ్ అదానీ, మరో ఏడుగురు నిందితులు సెకీ నుంచి ఆంధ్రప్రదేశ్ డిస్కంలు ఏడు మెగావాట్లు సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019 నుంచి 2024 మధ్య కాలంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం 2029 కోట్లు ముడుపులు తీసుకున్నట్లు అమెరికా కోర్టు వెల్లడించిందన్నారు. తక్షణమే ఈ ఒప్పందాలన్నీ రద్దు చేయాలన్నారు. గంగవరం పోర్టును స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలని, డేటా సెంటర్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు కుమార్, సుబ్బారావు, పైడిరాజు, కృష్ణారావు తదితరులుపాల్గొన్నారు.

22వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు

మద్దిలపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 22వ వార్డు మంగాపురంకాలనీలో శనివారం టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి విశేష స్పందన లభిస్తోందన్నారు.

పుదుచ్చేరిపై చండీగఢ్ విజయం

విశాఖలో సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నీ ప్రారంభం

విశాఖపట్నం-స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నీలో భాగంగా శనివారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో చండీగఢ్ ఐదు వికెట్ల తేడాతో పాండిచ్చేరిపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాండిచ్చేరి నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 183 పరుగులు చేసింది. ఓపెనర్ అజయ్ రోహెరా కేవలం 56 బంతుల్లో 13 బౌండరీలు, 4 సిక్సర్లతో సెంచరీ (105) సాధించాడు. అంకిత్‌శర్మ (24), కృష్ణ (30 నాటౌట్) రాణించారు. చండీగఢ్ బౌలర్లలో సందీప్‌శర్మ, నిషంక్ బిర్ల చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చండీగఢ్ 19.1 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 184 పరుగులతో లక్ష్యాన్ని ఛేదించింది. మిడిల్ ఆర్డర్‌లో శివం బంబ్రి (69), రజన్ గద్ భవా (61) అర్ధ సెంచరీలు చేయగా, గౌరవ్‌పురి 27 (నాటౌట్) పరుగులతో రాణించి జట్టుకు విజయాన్నందించారు. పాండిచ్చేరిలో గౌరవ్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు.

ఎకో టూరిజం పార్కు సందర్శించిన ఫారెస్ట్ కన్జర్వేటర్



కంబాల కొండ ఎకో టూరిజం పార్కు పరిశీలిస్తున్న కన్జర్వేటర్ దివాన్ మైథిల్

ఆరిలోవ, నవంబరు 23 : (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర అటవీ శాఖ కన్జర్వేటర్ ఎండీ దివాన్ మైథిల్ శనివారం కంబా కొండ ఎకో టూరిజం పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్శకుల తాకిడి అధికంగా ఉండేలా చూడాలని, పార్కును ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. సందర్శకులఅవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్తీక మాసం కావడంతో పిక్నిక్‌ల సందడి ఎక్కువగా ఉంటుందని, ఇక్కడకు వచ్చే వారికి అవసరమైన సదుపాయాలుఅందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రేంజర్ శాస్త్రినిఆదేశించారు.

కంబాలకొండ అభివృద్ధికి, నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి కన్జర్వేటర్ మైథిల్‌కు రేంజర్ శాస్త్రి వివరించారు. శిథిలమైన కాటేజీలను పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. బోటింగ్ కొలనుకు ఎదురుగా ఉన్న కాటేజీ పనులు చేపడుతున్నట్టు చెప్పారు. సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు మరిన్ని కల్పిస్తామన్నారు.

అనంతరం ఆయన సందర్శకులతో ముచ్చటించారు. పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని పలువురు సందర్శకులు ఆయనకు సూచించారు. దీంతో సందర్శకులకు ఆకట్టుకునేలా కంబాల కొండ పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని వారితో కన్జర్వేటర్ అన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరణ ప్రకటన చేయాలి

» 29న పర్యటనలో ప్రధాని ప్రకటించాలని సీఐటీయూ డిమాండ్

» కార్మిక, కర్షక మహాసభ జయప్రదం చేయాలంటూ బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, నేతలు

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 29న విశాఖ పర్యటన సందర్భంగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుందని, దానిని సెయిల్‌లో విలీనం చేస్తున్నట్టు ప్రకటించాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 26న కార్మిక కర్షక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను శరవేగంగా అమలు జరుపుతుందన్నారు. ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా విశాఖలో కార్మికవర్గం 1400 రోజుల నుంచి ఐక్యంగా పోరాడుతోందన్నారు. కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి యాజమాన్యాలకు మోదీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందన్నారు. ఈ నెల 26న ఉదయం దొండపర్తి రైల్వే డీఆర్ఎం ఆఫీస్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. గాజువాకలో ఈ నెల 24న భారీ కార్మిక ప్రదర్శన సభ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీఎఫ్‌టీయూ కార్యదర్శి దేవా, నేతలు వై. రాజు, సుబ్బారావు, వెంకట్‌రెడ్డి, అప్పలరాజు పాల్గొన్నారు.

లాడ్జిల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

» పలు హోటళ్లలో లోపాలు బట్టబయలు

» ఫైర్ ఎన్‌వోసీలు, ట్రేడ్ లైసెన్సులు, జీఎస్టీ సర్టిఫికెట్లు వంటివేమీ లేవు!



లాడ్జిలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నగర పోలీసులు శనివారం ఉదయం లాడ్జిలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మొత్తం 270 మంది 80 బృందాలుగా విడిపోయి 81 లాడ్జిలు/హోటళ్లు, ఐదు మెన్స్ హాస్టళ్లలో ఉదయం ఐదు నుంచి 11 గంటల వరకూ సోదాలు చేశారు. లాడ్జిలో దిగిన వారి వివరాలతో కూడిన రికార్డుల నిర్వహణ, విదేశీయులు ఉంటే వారి వివరాలు నమోదుచేశారా?, లేదా?, మైనర్లు హోటళ్లలో దిగడం, వ్యభిచారం, ఫైర్ సేఫ్టీ, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ సర్టిఫికెట్, మద్యం విక్రయాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పనిచేసే సిబ్బంది వివరాలు వంటి వాటిని పోలీసులు పరిశీలించారు. 47 హోటళ్లు/లాడ్జిలకు ఫైర్ ఎన్ఓసీ, 22 హోటళ్లకు జీఎస్టీ సర్టిఫికెట్, ఎనిమిది హోటళ్లకు ట్రేడ్ లైసెన్స్, 11 హోటళ్లకు ఫుడ్‌సేఫ్టీ సర్టిఫికెట్ లేవని గుర్తించారు. అలాగే ఐదు హోటళ్లలో అతిథుల వివరాలను సరిగా నమోదుచేయకపోవడం, 36 హోటళ్లలో లగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లు లేకపోవడం వంటి లోపాలు గుర్తించారు. వీటిపై చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ముందుకువెళతామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. భద్రతను పరిశీలించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నియంత్రించేందుకు తరచూ తనిఖీలు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.

బీచ్‌రోడ్డులో బీజేపీ 'మహా' సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్, నాగేంద్ర, రవీంద్రరెడ్డి తదితరులు

రామ్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అఖండ విజయం సాధించడంతో బీచ్‌రోడ్డులో విక్టరీ ఎట్ సీ వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని బాణసంచా పేలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. విజయ సంకేతంగా బీచ్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడు తూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనపై ప్రజలు ఆమోదయోగ్యంతో ఉన్నారని మరోసారి రుజువైందన్నారు. బీజేపీ మరింత వేగంగా దూసుకుపోతుందని, దేశాభివృద్ధిపై చెరగని ముద్ర వేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి , రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, నేతలు కాశీవిశ్వనాథరాజు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నతనం నుంచి సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాలి



వివిధ రాష్ట్రాల సంప్రదాయాలతో వస్త్రధారణలో విద్యార్థులు

వెంకోజీపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు చిన్నతనం నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతీసంప్రదాలయాలపై అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించినట్టు శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.రమణి తెలిపారు. ఇసుకతోటలోని శ్రీచైతన్య టెక్నో స్కూలులో శనివారం వివిధ రాష్ట్రాల సంస్కృతీసంప్రదాయాల దుస్తుల అలంకరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సంప్రదాయ దుస్తులను ధరించి ఒకరికొకరు ఫ్యాన్సీ డ్రెస్ పోటీ పడ్డారు.

అనంతరం జరిగిన సమావేశంలో రమణి మాట్లాడుతూ దేశంలోని విభిన్న భాషలున్నట్లే, విభిన్న సంప్రదాయాలు కూడా ఉన్నాయన్నారు. వాటన్నింటినిపై విద్యార్థులకు చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరం పిల్లలకు ఇది ఎంతో అవసరం అన్నారు.

ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు


సత్యసాయి వేషధారణలో ఉన్న ప్రసాదరావుతో వాకర్స్ సంఘ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నాలుగు వరుసల రహదారికి ఆనుకుని ఉన్న పోర్టు స్టేడియంలో వాకర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యసాయిబాబా వేషధారణలో సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రసాదరావు ఆకట్టుకున్నారు. కీర్తనలు ఆలపించి సత్యసాయి బోధనలు వినిపించి మిఠాయిలు పంపిణీ చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని సత్యసాయి మందిరంలో వేడుకలు జరిగాయి. ఉపన్యాసాలు, ప్రవచనాలు, మంచి సూక్తులు, సాయిబాబా ఆశయాలను వివరించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధరావు మాస్టారు, కొణతాల జోగి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాప్స్‌లో రిజర్వేషన్ శాతం పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):గీత కార్మికులకు వైన్‌షాప్స్ 15 నుంచి 20 శాతం పెంచాలని ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణను గౌడశెట్టిపల్లి సంఘం నాయకులు కోరారు. శనివారం నగరానికి వచ్చిన ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గీతా కార్మిక సమస్యలను చర్చించారు. ఆయనను కలిసినవారిలో ప్రొఫెసర్ ఎం.వివేకానందమూర్తి, జి.మధు, ఆర్.కృష్ణగౌడ్, పి.ప్రసాద్, ఎస్.శ్రీనివాస్, పి.రాంబాబు తదితరులు ఉన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయానికి డిప్యుటేషన్‌పై ఏఈ బదిలీ

జగదాంబ కూడలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సింహాచలం దేవస్థానం అసిస్టెంట్ ఇంజనీరు కె.సూర్యనారాయణ మూర్తిని కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. దేవాదాయశాఖ కమిషనర్ నుంచి జిల్లా దేవాదాయశాఖ అధికారులకు ఇటీవల ఉత్తర్వులు జారీ అయ్యాయి. మార్గశిర మాసోత్సవాల నిర్వహణ కోసం గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈని బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

150 మందికి కంటి వైద్య పరీక్షలు

జగదాంబ కూడలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ శనివారం లక్ష్మీటాకీస్ వద్ద శెట్టిబలిజ సామాజిక భవనంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వన్‌టౌన్ సీఐ దేముడుబాబు ప్రారంభించారు. జర్నలిస్టు సంఘం పేదల కోసం ఇలాంటి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ అన్నారు. వైద్యులు, సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం ఆయనతో పాటు సమీప ప్రాంతాల నుంచి వచ్చిన 150 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దృష్టి సమస్యలున్నవారికి శంకర్‌ఫౌండేషన్ ద్వారా శస్త్రచికిత్సలు చేయిస్తామని జర్నలిస్టు సంఘం ప్రతినిధులు కీర్తన్, అర్జున తెలిపారు.

'సమస్యలపై ఉద్యమించాలి'

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): యువకులైన క్రైస్తవ నాయకులు సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవడం హర్షణీయమని, నేడు ఈ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై చట్టపరంగా ఉద్యమించాలని బిషప్ డాక్టర్ ఎంఎ పాల్ పిలుపునిచ్చారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో క్రిస్టియన్ మైనారిటీ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవులకు అవసరమైన వసతుల కోసం పోరాడాలన్నారు. సీఎంసీ ఛైర్మన్ ఎం.సుధాకర్, క్రిస్టియన్ మైనార్టీ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ కర్రి ఈశ్వర్ డానియల్, సంస్థ ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్, ఎద్దుల బాలరాజు, జనరల్ సెక్రటరీ జిమ్సీ వీకె కుంపట్ల, జాయింట్ సెక్రటరీ విజయదాస్, ట్రెజరర్ లాస్య మోజెస్ డేవిడ్, జాయింట్ ట్రెజరర్ అమోజాస్ ప్రకాష్, సీఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలి: జేవీ


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): దేశ సంపద సృష్టికర్తలమైన మనం ఉచిత పథకాల కోసం పాకులాడకుండా సంపదలో రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం పోరాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో 'కులగణన సామాజిక న్యాయం' అనే అంశంపై శనివారం నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అంబానీ, ఆదానీలు సంపద సృష్టికర్తలు కాదన్నారు. పాలకవర్గాలు అధికారం కోసం మోసాలు చేస్తూనే ఉన్నాయని, మన నోరు మూయించడానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మనకు రావాల్సిన వాటాను పొందడం హక్కుగా భావించాలన్నారు. సీపీఎం నాయకులు గంగారావు, సీనియర్ నాయకులు పి.శ్రీనివాస్, బి.కళ్యాణిరావు, జె.వి. ప్రభాకర్ తదితరులు మాట్లాడారు.

పుస్తక పఠనంతో భాషా నైపుణ్యం మెరుగు: ఎంపీ


పుస్తక ప్రదర్శన శాలలో నిర్వాహకులతో సంభాషిస్తున్న ఎంపీ శ్రీభరత్

మహారాణిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పుస్తకాలు మన ఊహాశక్తిని పెంపొందిస్తాయని మనస్సు ఏకాగ్రతగా ఉండేందుకు సహాయపడతాయని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు మహారాణిపేట పరిధిలోని హవామహల్‌లో కథా వేదికల రచయిత సమక్షంలో 5వ వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్‌ను ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుస్తక పఠనం ప్రాముఖ్యతను పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలో పాఠకులకు సాహిత్య సంస్కృతిని అందుబాటులోకి తీసుకురావటాన్ని అభినందించారు. పుస్తక పఠనం కథలపై ఆసక్తి పెంచుతుందని, కొత్త ప్రపంచాన్ని ఊహించేందుకు తోడ్పడుతుందన్నారు. ఒంటరిగా ఉన్నప్పుడు తోడుగా నిలుస్తుందన్నారు. భాషా నైపుణ్యం పెంపొందించేందుకు పుస్తకాలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. పిల్లలను కథల ప్రపంచాన్ని అన్వేషించాలని ఎంపీ ప్రోత్సహించారు. రెండు రోజులు నిర్వహించే ఉత్సవంలో క్రియేటివ్ రైటింగ్ వర్క్ షాపులు, కథా విన్యాసాలు, నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళలు పాల్గొన్నారు.

'సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేయాలి'

సీతంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విశాఖ పర్యటనకు ఈ నెల 29న వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకుంటూ, భారత ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, అయోధ్య రామ్‌లు తెలిపారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పైవిధంగా తీర్మానం చేశారు. 29న వేలాది మంది ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు వెళ్లాలని, 28న ఉదయం 8 గంటల నుంచి 36 గంటల పాటు వందలాది మంది కార్మికులు నిరాహార దీక్షలకు కూర్చుంటామని అయోధ్య రామ్ తెలిపారు. వేలాది మంది ఉద్యోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్మన్నపాలెం కూడలిలో ధర్నా చేయబోతున్నారన్నారు. ఆదివారం ఉదయం నుంచి గాజువాకలో మహా ప్రదర్శన ప్రారంభమై కొత్త గాజువాక, పాత గాజువాక ప్రాంతం మొత్తం ప్రదర్శన చేస్తామన్నారు.

ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటా: విష్ణుకుమార్‌రాజు


ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఎన్ఎంయుఏ ప్రతినిధులు

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భరోసా ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రవాణా మంత్రిని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరడంతో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయుఏ) ఆయనను అభినందించింది. అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని శనివారం విశాఖ వచ్చిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు సంఘ నాయకులు ఎయిర్ పోర్ట్ వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అసోసియేషన్ నాయకులు ఎ.కె. శివాజీ, పిళ్లా శంకరరావు, కెఎస్ఎన్ మూర్తి, నాయుడు, ఈశ్వరరావు, పి.జి.పతి తదితరులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, స్థాయి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మెట్టు రోడ్డులో ఆక్రమణల తొలగింపు

కంచరపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం మెట్టు నుంచి ఆర్పీపేట రైల్వే గేటు వరకు గల ప్రధాన రోడ్డులో చిరువర్తకులు, తోపుడు బళ్లతో ఆక్రమణలు పెరిగిన నేపథ్యంలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. సమీపంలో మూడు పాఠశాలల విద్యార్థులు, వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో శనివారం ఆంధ్రజ్యోతిలో కంచరపాలెం మెట్టు వద్ద నిత్యం ట్రాఫిక్ అవస్థలే.. అన్న కథనానికి సంబంధిత వార్డు టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు మజ్జి గోవింద్ రాజు, బి.సత్యబాబు సిబ్బందితో ఆక్రమణలను తొలగించారు. సర్వీస్ రోడ్డుకు ఇరుపక్కలా ఉండే చిరు దుకాణాలు, తోపుడు బళ్లను తీయించి వేయడంతో పాదచారులు, విద్యార్థులకు రాకపోకల ఇబ్బంది లేకుండా చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు.

సాగర తీరంలో గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు


ఉత్సవ ప్రారంభ సూచికగా గిరిజన సంప్రదాయ థింసా నృత్య ప్రదర్శన

మహారాణిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డులో గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. బీచ్‌రోడ్డులోని విష్ణుప్రియా ఫంక్షన్ హాల్ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక శిక్షణ విభాగం ఆధ్వర్యంలో స్వాభిమాన్ ఉత్సవాలను రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన ఉత్పత్తుల పేరుతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేశారు. గిరిజనులు తయారు చేసిన తేనెబొమ్మలు, అరకు కాఫీ, గిరిజనుల ఆహార ఉత్పత్తులు, వివిధ రకాల వస్తువులతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. వీటి అమ్మకాలు సైతం నిర్వహిస్తున్నారు. గిరిజనుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం నుంచి ఈ నెల 26 వరకు ఎగ్జిబిషన్ ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

నిఫ్ట్ కేంద్రంలో ప్రవేశాలకు ఆహ్వానం



వివరాలు వెల్లడిస్తున్న డా.ఎం.అన్నాజీ శర్మ

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) హైదరాబాద్ కేంద్రంలో 2025 జులై నుంచి ప్రవేశాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని క్యాంపస్ అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.ఎం.అన్నాజీ శర్మ తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రధాన సంస్థ నిఫ్ట్ సొంత ఐఐటీలు, ఐఐఎంల వంటి డిగ్రీలను ప్రదానం చేస్తుందన్నారు. డిజైన్, మేనేజ్‌మెంట్, టెక్నాలజీ ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌గా ఆవిర్భవించిందన్నారు. గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ తదితర కోర్సులు అందిస్తుందన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఫ్యాషన్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అర్హులుగా పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రవేశాల క్యాలెండర్ 2025 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈ నెల 20న ప్రారంభమయ్యాయని, గడువు 2025 జనవరి 6 వరకు ఉందన్నారు. అన్ని యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లకు లిఖితపూర్వక ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 9న జరుగుతుందన్నారు. తుది ఫలితాల ప్రకటన, ఆన్‌లైన్ సీట్ల కేటాయింపు ఏప్రిల్ చివరి వారంలో ఉంటాయన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐఎఫ్‌టీ.ఏసీ.ఇన్/అడ్మిషన్ మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జాయింట్ డైరెక్టర్ అవినాష్, అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్ పాల్గొన్నారు.

ఈతలపాక సుజాతకు సత్కారం


సుజాతను సత్కరిస్తున్న నాయకులు

అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఈతలపాక సుజాతను కైలాసపురంలో ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఎం.ఆనంద్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నామినేటెడ్ పదవుల్లో అందరికీ సమన్యాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. నాయకులు కె.ఈశ్వరరావు, కె.అచ్చిబాబు, ఇ.శ్యామ్‌సుందర్, జి.గంగరాజు, ఎం. అప్పారావు, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, నూకరాజు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి ఓవరాల్ విజేతలు విశాఖ


పతకాలు, జ్ఞాపికలతో బాక్సింగ్ విజేతలు

విశాఖపట్నం స్పోర్ట్సు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నీలో విశాఖ బాలుర, బాలికల జట్లు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. మచిలీపట్నంలో జరిగిన అండర్-17 బాలికల విభాగంలో క్రీడాకారిణులు 13 స్వర్ణ, ఒక రజత, ఒక కాంస్య పతకంతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకోగా బాలుర విభాగంలో బాక్సర్లు తొమ్మిది స్వర్ణ, ఒక రజత, మూడు కాంస్య పతకాలతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో క్రీడాకారులు అద్భుతంగా రాణించి పది స్వర్ణ పతకాలు, ఒక రజత పతకంతో ఓవరాల్ చాంపియన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను సొంతం చేసుకున్న క్రీడాకారులను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి దేముడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు అభినందించారు.

ఘనంగా మహిళా కళాశాల వార్షికోత్సవం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల 49వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల ముందుగా కళాశాల వ్యవస్థాపకులు సిరవరపు సూర్యారావు చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వార్షిక సంవత్సరంలో విద్యార్థినుల ప్రగతిని వివరించారు. ఈ కాలేజీలో చదివిన అనేక మంది ఉన్నత స్థాయిలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో చూపిన ప్రతిభను నిరూపించుకోవడానికి ఇది వేదికగా నిలుస్తుందన్నారు. అనంతరం అకడమిక్, క్రీడలు, సామాజిక సేవ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు పతకాలు అందజేసి అభినందించారు. విద్యార్థి సంఘ నూతన కార్యవర్గ ప్రతినిధుల పేర్లను కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ ఆర్.కిరణ్మయి ప్రకటించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, కో-ఆర్డినేటర్ బి.సంతోషి అనూష, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారం లేని గిరిజన స్వాభిమాన ఉత్సవం

... 5వ పేజీ తరువాయి

నిర్వహించలేదు. కనీసం మీడియాకు కూడా సమాచారం లేదు. బీచ్ రోడ్డులో శని, ఆదివారాల్లో ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా జనాలు భారీగా హాజరు కావడం రివాజు కాబట్టి, నృత్యాలు చూడడానికి, అక్కడే అమ్మేవి కొనడానికి అంతా అటు వైపు వెళ్లారు. అధికారికంగా కార్యక్రమాన్ని ఎవరూ అడ్రస్ చేయలేదు. విశాఖపట్నం వంటి నగరంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి, ఎవరినీ పిలవకపోవడం చూస్తుంటే ఏపీటీఊర్ఐ వ్యవహారాలపై ఎవరూ దృష్టి పెట్టడం లేదని తెలుస్తోంది.

ఉత్తరంలో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

కంచరపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గంలో జీవీఎంసీ 48వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు జోరుగా, ఉత్సాహంగా జరుగుతోంది. వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు గొర్లె అప్పారావు ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2,400 మందికి సభ్యత్వాలు ఇచ్చారు. నెల రోజుల నుంచి కొండవాలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వార్డు పరిధి జైభారత్ నగర్, శ్రీనివాస నగర్, బాపూజీనగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్లె అప్పారావు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదు అన్ని వర్గాల వారికి భరోసా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు కడుముల దామోదరావు, సత్యాడ అప్పారావు, జయశ్రీ, సరోజనీ, వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఫోన్ అడిక్షన్

... 5వ పేజీ తరువాయి

భవిష్యత్తులో సెల్‌ఫోన్ అడిక్షన్‌లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. సెల్‌ఫోన్ స్క్రీన్‌ను పదే పదే టచ్ చేయడం వల్ల నిద్రలో కూడా పిల్లలు చేతిని అలా ఆడిస్తూనే ఉంటారని, మెదడుపై తీవ్ర ప్రభావాన్ని చూపి మానసిక సమస్యలకు దారితీయవచ్చునని హెచ్చరిస్తున్నారు.

ఫోన్‌లోనే ఆనందాన్ని వెతుక్కుంటూ..

ఒకప్పుడు పిల్లలు బయట అనేక రకాల ఆటలు ఆడుకునేవాళ్లు. కానీ, పట్టణీకరణ, స్కూల్స్‌లో గ్రౌండ్స్ లేకపోవడంతో క్రీడలకు దూరంగా ఉండిపోతున్నారు. ఇళ్లల్లోనే గంటల తరబడి ఉంటున్న పిల్లలు ఆనందం కోసం ఫోన్, ట్యాబ్ ఎక్కువసేపు వాడుతున్నారు. చిన్న వయసులో గేమ్స్, ఆటలు వీడియోలు చూడడం ద్వారా కోరుకునే ఆనందం వయసు పెరుగుతున్న కొద్దీ రకరకాలుగా మార్పు చెందే ప్రమాదం ఉంది. చిన్న వయసులోనే పోర్న్ చూడడం, బెట్టింగ్, పేకాట వంటివి ఆడడం ద్వారా జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇటువంటి కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

అనారోగ్య సమస్యలు..

ఫోన్ అధికంగా వినియోగించే చిన్నారుల్లో సోషలైజేషన్ పూర్తిగా దెబ్బతింటుంది. దీనివల్ల పిల్లలు అన్ని విషయాల్లోనూ వెనుకబడిపోతారు. ఏకాగ్రత లోపిస్తుంది. సెల్‌ఫోన్ రేడియేషన్ వల్ల పలు ఇబ్బందులు ఎదురుకావచ్చు. యూవీ కిరణాలు పిల్లల కళ్లను దెబ్బతీస్తాయి. కంటిలోని సున్నితమైన రెటీనాపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ స్క్రీన్ వెలుతురుతో కంటి చూపు క్రమంగా తగ్గుతుంది. కొందరు చిన్నారులు ఫోన్‌తో ఎక్కువ సమయం గడపడం వల్ల మాటలు కూడా మరిచిపోతున్నారని, తల్లిదండ్రులు దీనిని గుర్తించలేకపోతున్నారని నిపుణులు చెబుతున్నారు. అదే పనిగా కూర్చుని ఫోన్ చూడడం వల్ల వెన్ను సంబంధిత సమస్యలు, ఒబెసిటీ ఇబ్బందులు వేధిస్తాయి. ఇంకా గందరగోళం, ఆలోచనా శక్తి తగ్గడం వంటి సమస్యలు కూడా వస్తాయి. తెలివితేటలు మందగించవచ్చు. 13 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్కులు సెల్‌ఫోన్ అతి వినియోగంతో డిప్రెషన్, తీవ్రమైన ఒత్తిడి వంటి వాటితో ఇబ్బందిపడుతున్నారు. ఈ వయసువారు ఎక్కువగా గేమ్స్ ఆడడంతోపాటు చూడకూడని వెబ్‌సైట్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు పలు అధ్యయనాలు వెల్లడించాయి.

బయటపడే మార్గాలు..

పిల్లలు ఉన్నప్పుడు తల్లిదండ్రులు కూడా అత్యవసరమైతే తప్ప ఫోన్లకు దూరంగా ఉండాలి. ఏవైనా బొమ్మలు కొనిచ్చి వాటితో ఆడుకునేలా చేయడం ద్వారా పిల్లలు అన్నం తినేలా చేయవచ్చు. సెల్‌ఫోన్‌లోనే ఆనందం దొరుకుతుందనే భావనను పిల్లల నుంచి బయటకు తీసేయాలి. ఆ ఆనందాన్ని వాళ్లకు బయట లభించేలా చేయాలి. ఇందుకోసం మైదానాలకు తీసుకువెళ్లి ఆడించడం, డ్యాన్స్, యోగా వంటి తరగతుల్లో చేర్పించడం చేయాలి. పిల్లలను శారీరక శ్రమ కలిగించే కార్యక్రమాల్లో భాగం చేయడం ద్వారా మాత్రమే ఈ తరహా అలవాట్లకు దూరంగా ఉంచేందుకు అవకాశం ఉంటుంది.

పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే

చిన్నారుల సెల్‌ఫోన్ వినియోగం అసాధారణ రీతిలో పెరిగింది. ఏడాది నుంచి ఆరేళ్ల పిల్లల వరకూ అన్నం తినాలంటే తప్పనిసరిగా ఫోన్ ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. పదేళ్ల వయసు వచ్చేసరికి పిల్లల్లో ఫోన్ వినియోగం వ్యసనంగా మారుతోంది. అలవాటు పరిధి దాటితే ఎవరూ చెప్పినా ప్రయోజనం ఉండదు. కొన్నిసార్లు మందులు వినియోగించి మాన్పించే స్థాయికి కూడా పిల్లలు వెళ్లిపోతారు. మానసిక రోగాలకు ఈ అలవాటు కారణం అవుతుంది. దీనికి బాధ్యత తల్లిదండ్రులే వహించాలి. వీటి నుంచి బయటపడే మార్గాలను వారే చూడాలి. మైదానాలకు తీసుకువెళ్లడం, ఆటల్లో భాగస్వామ్యం చేయడం, మ్యూజిక్, యోగా, డ్యాన్స్ వంటి కోర్సుల్లో చేర్పించడం ద్వారా సెల్‌ఫోన్‌కు దూరం చేయవచ్చు. అలా చేస్తే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారు.

- డాక్టర్ జి.భాగ్యారావు
మానసిక వైద్య నిపుణులు

భూ విలువల పెంపుపై కసరత్తు

... 5వ పేజీ తరువాయి

ఉన్నాయి. ఎండాడ, రుషికొండ, మధురవాడ, ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి...ఇలా శివారు ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఉన్నచోట కొత్త వెంచర్లు వస్తున్నాయి. అక్కడ రేట్లు పెరిగాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్నారు. ప్రభుత్వం కోరితే నగరంలో భూముల ధరలు 20 శాతం వరకు, శివార్లలో 30 నుంచి 40 శాతం వరకు పెంచుతూ ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంది. ఈ ధరలను ప్రభుత్వానికి పంపే ముందు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఉండే కమిటీలో జీవీఎంసీ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈఓ, మండల తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ తదితరులు చర్చించి రేటు నిర్ణయిస్తారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. నగరంలో ఫ్లాట్ల ధరలకు వస్తే నిర్మాణ వ్యయం పెరగడంతో చ.అ. రేటు పెంచి విక్రయిస్తున్నారు. ఫ్లాట్ల మార్కెట్ విలువ కూడా పెంచే అవకాశం ఉంది.

అభ్యంతరాలకు ఆహ్వానం

జిల్లాలో చాలాచోట్ల అనుకోకుండా కొన్ని తప్పులు దొర్లాయి. నివాసం ఉండే ప్రాంతాలు వాణిజ్య ప్రాంతాలు పుస్తకాల్లో నమోదు చేశారు. దానివల్ల అక్కడి రేటు, పన్నులు అధికంగా ఉంటాయి. అలాంటివి ఏమైనా ఉంటే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, సరిచేయాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖను ఆదేశించింది. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు తెలిపారు.

హౌసింగ్‌కు ఇసుక కొరత

... 5వ పేజీ తరువాయి

మాత్రమే వస్తున్నాయి. నాగావళి నదిలో ఇసుకను ఎక్కువగా సంబంధిత కాంట్రాక్టరు ప్రైవేటు అవసరాలకు కేటాయిస్తున్నారు. గృహ నిర్మాణాలకు సరిపడా ఇసుక ఇవ్వడం లేదనే వాదన వినిపిస్తోంది. మొత్తం 65 లేఅవుట్‌లలో 1,30,598 ఇళ్లు మంజూరుకాగా 25,086 పూర్తయ్యాయి. మరో 6,338 ఇప్పటివరకూ ప్రారంభం కాలేదు. వచ్చే నెలాఖరుకల్లా తొమ్మిది వేల ఇళ్లు పూర్తిచేయడంతోపాటు, మిగిలిన ఇళ్లకు సంబంధించి నిర్మాణాలు వేగవంతం కావాలంటే రోజుకు కనీసం 750 టన్నుల ఇసుక అవసరం. ఇంకా కూలీల సంఖ్య పెంచితే రోజుకు 1,000 టన్నులు కావాలని అధికారులను కాంట్రాక్టర్లు కోరుతున్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న 250 నుంచి 300 టన్నుల ఇసుక ఏ మూలకూ సరిపోవడం లేదని చెబుతున్నారు. ఇలాగైతే అధికారులు ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయడం అంత సులువుకాదని కాంట్రాక్టర్లు అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఒక రీచ్ పూర్తిగా విశాఖపట్నంలో గృహ నిర్మాణాలకు కేటాయించాలని ఆ జిల్లా యంత్రాంగం ద్వారా కాంట్రాక్టర్‌ను కోరాలని అధికారులు నిర్ణయించారు. ఇసుక కొరత నిర్మాణాలకు ఇబ్బందిగా మారిందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుతానికి రోజుకు 750 టన్నులు సరఫరా చేసేలా కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్నామన్నారు.

15,287

... 5వ పేజీ తరువాయి

లేదా ఆఫ్‌లైన్‌లో అయితే సంబంధిత ఓటరు నమోదు అధికారి, సహాయ నమోదు అధికారికి నిర్దీత దరఖాస్తు ఫారంలో అందజేయాలని సూచించారు. ఇంకా కొత్తగా ఓటరుగా నమోదుకు లేదా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని ఉపాధ్యాయులు వచ్చే నెల తొమ్మిదో తేదీలోగా తమ దరఖాస్తులు అందజేయవచ్చునన్నారు. ఈనెల ఒకటో తేదీ నాటికి ఆరేళ్ల ముందు మాధ్యమిక పాఠశాలలకు తక్కువకాని విద్యా సంస్థలో కనీసం మూడేళ్లపాటు బోధనానుభవం ఉండాలని, అందుకు సంబంధించిన ధ్రువీకరణపత్రం, ఇతర డాక్యుమెంట్లు అంటే నివాస ధ్రువపత్రం, పాస్ పోర్టు ఫొటో జతచేసి ఫారం-19 సమర్పించాలన్నారు. కాగా అభ్యంతరాలు పరిష్కరించి వచ్చే నెల 30న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

3 ఇసుక యార్డులు

... 5వ పేజీ తరువాయి

టెండర్లు ఆహ్వానించింది. గాజువాకకు 19 దరఖాస్తులు రాగా...గుంటూరుకు చెందిన నాగేంద్ర ఇన్‌ఫ్రా సంస్థ దరఖాస్తు మాత్రమే సాంకేతికంగా అర్హత సాధించింది. అలాగే ముడసర్లోవలో స్టాకు పాయింట్ నిర్వహణకు 17 దరఖాస్తులు రాగా ఎనిమిది సంస్థలు అర్హత సాధించగా వారి నుంచి లాటరీ ద్వారా గుంటూరుకు చెందిన నన్నపనేని ఎర్త్ మూవర్స్ సంస్థను ఎంపిక చేశారు. భీమిలిలో పాయింట్ నిర్వహణకు 13 సంస్థలు దరఖాస్తు చేయగా రాజమండ్రికి చెందిన ఎస్ఐఎస్ఎస్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థ అర్హత సాధించింది. పాయింట్ నిర్వహణకు నాలుగు ఎకరాలు అవసరం. దానిని లీజుకు తీసుకోవాల్సి ఉంటుంది. టెండర్ల దాఖలుకు రూ.రెండు కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉండడం, సాలీనా రూ.రెండు కోట్ల టర్నోవర్‌తోపాటు ఏటా కనీసం రూ.కోటి విలువైన పనులు చేసి ఉండాలన్న నిబంధన పెట్టారు. అలాగే స్టాకు యార్డుగా గుర్తించే భూమి ప్రధాన రహదారికి ఆనుకుని లేదా సమీపంలో ఉండాలని నిబంధన ఉంది.

స్టాకు పాయింట్లలో 10 వేల టన్నుల నిల్వలు

ప్రతి స్టాకు పాయింట్‌లో కనీసం పది వేల టన్నుల ఇసుక నిల్వ ఉండేలా కాంట్రాక్టు పొందిన సంస్థ చూసుకోవాలి. శ్రీకాకుళం, రాజమండ్రి నుంచి ఇసుక తీసుకువచ్చేందుకు ఈ సంస్థలకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది. ప్రత్యేకించి రీచ్‌లు కేటాయించే అవకాశం ఉంది. నగరంలో చిన్నపాటి నిర్మాణదారులు, ఇళ్ల మరమ్మతులు చేసుకునే వారికి ఇసుక సరఫరా చేసేందుకు ఈ స్టాకు పాయింట్లు ఏర్పాటుచేస్తున్నారు. వీటి నుంచి నగరంలో ఏమూలకైనా గరిష్ఠంగా 20 టన్నుల ఇసుక విక్రయిస్తారు. ఒకటి, రెండు టన్నులు కూడా కొనుగోలు చేయవచ్చు. కాగా ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ఇసుక విక్రయాలు చేపట్టాల్సి ఉంటుందని గనుల శాఖ ఏడీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. అంతకు మించి ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మూడు సంస్థల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించి నిబంధనలు ఉల్లంఘిస్తే కాంట్రాక్టు రద్దు చేస్తామన్నారు.

గాజువాక పాయింట్ ఎంపికపై ఆరోపణలు

గాజువాకలో బీహెచ్‌పీవీ వద్ద స్టాకు పాయింట్ ఏర్పాటుకు గుంటూరుకు చెందిన ఒక సంస్థకు అవకాశం ఇచ్చారు. అయితే ఆ పాయింట్ కోసం మరొకరు కూడా పోటీ పడ్డారు. ఆయన ఏడెకరాలు స్థలం చూపించినా కాదని గుంటూరుకు చెందిన కంపెనీని ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా ఒక సంస్థ మాత్రమే భూమి చూపించిందన్నారు. అందువల్ల ఆ సంస్థ దరఖాస్తు మాత్రమే సాంకేతిక బిడ్డింగ్‌లో నిలబడిందన్నారు.



ఉభయ దేవేరులతో పూజలందుకున్న శ్రీవారు

శ్రీవారికి ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): షీలానగర్ ఎస్‌టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో కార్తీక శనివారాన్ని పురస్కరించుకుని శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున స్వామివారికి పంచామృతాలతో అభిషేకించాక ప్రత్యేక పుష్పాలతో తోమాలసేవ జరిపారు. సాయంత్రం దివ్యక్షేత్రంలోని వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసిన విశేష పుష్పాలతో సహస్రనామార్చన, నక్షత్ర, కుంభహారతులివ్వడంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. పాలకమండలి సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

వాంబే కాలనీలో తిరువీధి ఉత్సవం

పెదగంట్యాడ: ఇక్కడి వాంబే కాలనీలో గరుడాద్రిపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరునికి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమైన ఉత్సవం వాంబేకాలనీ, సంజీవగిరికాలనీ, ప్రియదర్శనీకాలనీ, గిరిజాకాలనీల మీదుగా మళ్లీ ఆలయానికి చేరుకుంది. తొలుతగా శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. ఆలయ కమిటీ ఛైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, రాజాన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన

అగనంపూడి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పరిదధి కొండయ్యవలస అంగన్‌వాడీ కేంద్రంలో ఇనిస్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కె.కనకలక్ష్మి మాట్లాడుతూ మహిళలంతా పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. బాలింతలు, గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, అంగన్‌వాడీకేంద్రాల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారులకు ఎమ్మెల్యే పి.గణబాబు హామీ

మల్కాపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జింక్ గేటు సమీపంలో ఫుట్‌పాత్‌పై చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నవారికి ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అండగా నిలిచారు. ఇటీవల ఫుట్‌పాత్‌పై ఉన్న కాయగూరలు, పండ్ల దుకాణలను పోలీసులు తొలగించారు. ఈ నేపథ్యంలో సుమారు 200 మంది వ్యాపారులు శనివారం ఉదయం ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి తమ గోడును వినిపించారు. ఇది తప్ప మరో బతుకుదారి లేదని, అందువల్ల తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సోమవారం తాను వస్తానని, అప్పటివరకు ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు పెట్టొద్దని సూచించారు. జీవీఎంసీ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి ఎవరూ వ్యాపారుల జోలికి పోవద్దని చెప్పారు.

సినిమా గైడ్

● **మెకానిక్ రాఖీ:** మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)

● **దేవకీనందన వాసుదేవ:** జగదాంబ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)

● **జీబ్రా:** శారద, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), తాతా (తగరపువలస)

● **కంగువా:** సంగం, రమాదేవి, శ్రీరామ, కామేశ్వరి, మౌర్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక)

● **లక్కీ భాస్కర్:** వెంకటేశ్వర

● **అమరన్:** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 54, టమాటా 36, వంకాయలు (తెలుపు)32, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 34, పచ్చిమిర్చి 32, కాకరకాయలు 38, బీరకాయలు 34, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 38, క్యాబేజి 34, క్యారెట్ 72 దొండకాయలు 34, బంగాళ దుంపలు 40, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 62, పొటల్స్ 50, కీరదోస 26, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడ దుంపలు 34, కంద 66, దేముడు చిక్కుడు 68, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్రపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	580
విజయనగరం	584
శ్రీకాకుళం	584

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

ప్రజల హృదయాల్లో కొలువైన సత్యసాయిబాబా

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

సత్యసాయి బోధనలు అనుసరణీయం: ఎమ్మెల్యే పంచకర్ల

పలుచోట్ల ఘనంగా జయంత్యుత్సవాలు

కూర్మన్నపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయిబాబా భక్తులందరి హృదయాల్లో కొలువై ఉన్నారని, వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు చక్కదిద్దుతూ సన్మార్గంలో నడిపిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 86, 87 వార్డుల పరిధిలోని వడ్లపూడి, కణితి, కూర్మన్నపాలెంలలో గల సత్యసాయి ధ్యాన మందిరాల్లో శనివారం నిర్వహించిన సత్యసాయిబాబా 99వ జయంత్యుత్సవాల్లో ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ సేవలో పాల్గొన్న పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ 'గాజువాక' కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, నాయకులు కారుమూరి మహేశ్, ఎస్.బాబూరావు, వి.శ్రీను, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు. నారాయణ సేవ, నగర సంకీర్తన, పల్లకీ సేవా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్తులు, సత్యసాయి భజన బృందం సభ్యులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థుల బాబా నృత్యరూపకం, కోలాటాలు, భక్తి గీతాలు అలరించాయి. అలాగే 70వ వార్డు పరిధి ఎల్వీ నగర్‌లో భగవాన్ సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు నగర సంకీర్తన చేపట్టారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు.



కణితిలో దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న పల్లా, జగన్, తదితరులు



పంచకర్లను సత్కరించి సత్యసాయిబాబా చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

పెందుర్తి: సత్యసాయిబాబా బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సుజాతనగర్‌లోని సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో ఆనందసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించిన సత్యసాయి జయంతికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ట్రస్టు సమకూర్చిన కుట్టుమిషన్లు, దుప్పట్లు, చీరలు, నిత్యావసర సరకులను పేదలకు పంచకర్ల పంపిణీ చేశారు. వేకువజామున నగర సంకీర్తన, భజనలు నిర్వహించాక సత్యసాయిని అభిషేకించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. కార్పొరేటర్లు సేనాపతి వసంత శంకరరావు, ముమ్మన దేవుడు భజన మండలి గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, టీడీపీ నాయకుడు దాట్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ సత్యసాయి సేవా మందిరంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు పీఆర్ఎస్ఎస్ నాయుడు, స్టీల్‌ప్లాంట్ ఉన్నతాధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి బాబా జయంత్యుత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మందిరంలో ఓంకారం, సుప్రభాత సేవ, నగర సంకీర్తన, హనుమాన్ చాలీసా పారాయణం, రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను చేపట్టడంతో పాటు అన్న సమారాధన చేపట్టారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ జి.రామకృష్ణ, ఉక్కు అధికారులు రంజాన్ మోహంతి, గౌతమ్, పూర్వ డైరెక్టర్ ఎస్ఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: ఇక్కడి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా జయంతిని నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ప్రతినిధి కేఎస్ఎన్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలోని రోగులు, బాలింతలు, గర్భిణులకు సూపరింటెండెంట్ డాక్టర్ భారతి చేతుల మీదుగా పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ, రమేశ్‌బాబు, బి.సత్యనారాయణ, జి.సుశీల గజేంద్రరావు, వి.నారాయణరావు, జయ, అప్పలనర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకుని స్థానిక సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బాబా చిత్రపటానికి భక్తులు పూలమాలలు వేసి సాయి సంకీర్తనలు ఆలపించి అనంతరం పూజలు చేశారు. ఈ పూజలలో కాలనీ నాయకులు గుడివాడ లతీశ్, సంగ్రాన నూకరాజు, గవర రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి జంక్షన్/వేపగుంట: గ్రేటర్ 90వ వార్డు పరిధి ఏపీఎస్ఈబీ కాలనీ షిర్డీ సాయిబాబా ఆలయ ఆవరణలో గోపాలపట్నం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పి.గణబాబు సత్యసాయికి పూజలు చేశారు. నిరుపేదలకు దుప్పటు, చీరలు పంపిణీ చేశారు. ఉదయం నగర సంకీర్తన, సహస్ర పుష్పార్చన, మధ్యాహ్నం అన్న సంతర్పణ చేపట్టారు. సాంస్కృతిక ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్ బొమ్మిడి రమణ, సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.నాయుడు, భజన మండలి కన్వీనర్ జగదీశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రహ్లాదపురం సమీపం పల్లినారాయణపురం సత్యసాయి మందిరంలో సత్యసాయి వ్రతాలు, అన్న సమారాధన చేపట్టారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో వేకువజాము ఐదు గంటలకే సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగిస్తూ భక్తులు నగర సంకీర్తన చేపట్టారు. కొవ్వొత్తులు పట్టుకుని సత్యసాయిబాబా పాటలను ఆలపించారు. ఇండస్ట్రియల్ కాలనీలో రాముడువారి ఆలయం వద్ద అన్నసమారాధన, శ్రీహరిపురం మెయిన్ రోడ్డులో ప్రసాదం పంపిణీ చేపట్టారు.

ఓటర్ల జాబితా సవరణకు స్పందన శూన్యం

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో శ్రీలేఖ

గోపాలపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం శనివారం ప్రహసనంగా జరిగింది. ఓటరు నమోదు, జాబితాల సారాంశ సవరణ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించడానికి అధికారులు చర్యలు చేపట్టినా సరైన ప్రచారం లేక స్పందన కరువైంది. గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి బీఎల్‌వోలు హాజరైనా ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం మందకొడిగా సాగింది. కొన్ని చోట్ల కనీస స్పందన లేక బీఎల్‌వోలు వెనుదిరిగారు.

గోపాలపట్నం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

గోపాలపట్నం జెడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, జాబితాల సవరణ కేంద్రాన్ని ఆర్డీవో శ్రీలేఖ, గోపాలపట్నం తహసీల్దార్ రమేశ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు ఆర్డీవో పలు సూచనలిచ్చారు. కాగా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, జాబితాల సవరణ కార్యక్రమం ఆదివారం కూడా నిర్వహించనున్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు, జాబితాల్లో సవరణ చేయదలచిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయింత్రం వరకూ బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని రెవిన్యూ అధికారులు తెలిపారు.



బీఎల్‌వోలకు సూచనలిస్తున్న ఆర్డీవో పి.శ్రీలేఖ

కోలుకుంటున్న డయేరియా బాధితులు

గాజువాక, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కలుషిత నీటిని తాగడం వల్ల డయేరియా బారినపడిన బాధితులు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. గాజువాక సాయిరాంనగర్ ప్రాంతంలో శనివారం ఇంటింటికీ వైద్య బృందాలు వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. ఇదే ప్రాంతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు కూడా అందించారు. గాజువాక జోనల్ కమిషనర్‌తో పాటు ఏఎంహెచ్‌వో, ఇతర అధికారులు, వైద్య బృందం స్థానికుల ఆరోగ్య స్థితిగతుల గురించి ఆరా తీశారు. అంతేకాకుండా కలుషిత నీరు సరఫరా అయిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడంతో పాటు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కొళాయిల ద్వారా వచ్చే నీటిని వేడి చేసి తాగాలని, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉంటే మందులు వాడాలని సూచించారు. అలాగే సాయిరాంనగర్‌లోని వీధులన్నింటినీ శుభ్రపరిచారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడిందని అధికారులు తెలిపారు.



సాయిరాంనగర్ వాసులకు వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

బుచ్చిరాజుపాలెంలో మూడిళ్లలో చోరీ

15 తులాల బంగారం, రూ.7 లక్షల నగదు అపహరణ

మర్రిపాలెం (విశాఖపట్నం), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ఎయిర్‌పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధి బుచ్చిరాజుపాలెం గవరవీధిలోని మూడిళ్లలో చోరీలకు పాల్పడి బంగారం, నగదు అపహరించుకుపోయారు. వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు, బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుచ్చిరాజుపాలెం గవరవీధి రైల్వే ట్రాక్ సమీపంలోని మూడంతస్తుల భవనంలో వానపల్లి పోతురాజు, గంగాయమ్మ వృద్ధ దంపతులు నివాసముంటున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వారు నర్సీపట్నం వెళ్లారు. అర్ధరాత్రి ప్రవేశించిన దొంగలు తలుపులు విరగ్గొట్టి ఇంట్లో ఉన్న నగదు, బంగారం కాజేశారు. అదే ఇంట్లో కింద పోర్షన్‌లో ఎవరూ లేకపోవడంతో వెండి వస్తువులు దోచుకుపోయారు. అనంతరం ఇంటి వెనక ఉన్న గ్రూప్‌హౌస్‌లోకి ప్రవేశించి కింద పోర్షన్‌లో ఎవరూ లేకపోవడంతో తలుపు గొళ్లెం విరిచి పడక గదిలోకి ప్రవేశించి బీరువాను విరగ్గొట్టి నగదు, బంగారం దోచుకుపోయారు. కాగా ఇంట్లో ఓ గదిలో కట్టేసి ఉన్న కుక్క అరవడంతో ఆ గదికి గడియ పెట్టేసి పారిపోయారు. దొంగతనం జరిగిందని ఉదయాన్నే గుర్తించిన స్థానికులు ఇళ్ల యజమానులకు సమాచారం అందించారు. వారు వచ్చి ఎయిర్‌పోర్ట్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం జరిగిన ప్రదేశానికి సిబ్బందితో వచ్చి సీఐ శ్రీనివాసరావు పరిశీలించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీమ్ సిబ్బంది వేలిముద్రలు సేకరించింది. తెలిసిన వ్యక్తులు ఎవరైనా చోరీలకు పాల్పడ్డారా, లేకా బయట నుంచి ఎవరైనా వచ్చారా? అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఇళ్ల యజమానులు పోతురాజు గంగాయమ్మ తమ ఇంట్లో 15 తులాల బంగారం, రూ.7 లక్షల నగదును దొంగలు అపహరించినట్టు ఫిర్యాదులో పేర్కొనగా, గ్రూప్‌హౌస్‌లో నివాసముంటున్న ధనాల సత్యవతి తన ఇంట్లో అరతులం బంగారం, 18 తులాల వెండి పోయినట్టు పోలీసులకు తెలిపారు.



ఓ ఇంట్లోని బీరువాను విరగ్గొట్టిన దొంగలు

లాడ్జిల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

పలు హోటళ్లలో లోపాలు బట్టయలు

ఫైర్ ఎన్‌ఓసీలు, ట్రేడ్ లైసెన్సులు, జీఎస్టీ సర్టిఫికెట్లు వంటివేమీ లేవు!

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నగర పోలీసులు శనివారం ఉదయం లాడ్జిలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మొత్తం 270 మంది 80 బృందాలుగా విడిపోయి 81 లాడ్జిలు/హోటళ్లు, ఐదు మెన్స్ హాస్టళ్లలో ఉదయం ఐదు నుంచి 11 గంటల వరకూ సోదాలు చేశారు. లాడ్జిలో దిగిన వారి వివరాలతో కూడిన రికార్డుల నిర్వహణ, విదేశీయులు ఉంటే వారి వివరాలు నమోదుచేశారా?, లేదా?, మైనర్లు హోటళ్లలో దిగడం, వ్యభిచారం, ఫైర్ సేఫ్టీ, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ సర్టిఫికెట్, మద్యం విక్రయాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పనిచేసే సిబ్బంది వివరాలు వంటి వాటిని పోలీసులు పరిశీలించారు. 47 హోటళ్లు/లాడ్జిలకు ఫైర్ ఎన్‌ఓసీ, 22 హోటళ్లకు జీఎస్టీ సర్టిఫికెట్, ఎనిమిది హోటళ్లకు ట్రేడ్ లైసెన్స్, 11 హోటళ్లకు ఫుడ్‌సేఫ్టీ సర్టిఫికెట్ లేవని గుర్తించారు. అలాగే ఐదు హోటళ్లలో అతిథుల వివరాలను సరిగా నమోదుచేయకపోవడం, 36 హోటళ్లలో లగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లు లేకపోవడం వంటి లోపాలు గుర్తించారు. వీటిపై చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ముందుకువెళతామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. భద్రతను పరిశీలించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నియంత్రించేందుకు తరచూ తనిఖీలు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.



ఓ లాడ్జిలో తనిఖీలు చేస్తున్న దృశ్యం

'జాతీయ ప్రమాణాలతో పార్కు నిర్మాణం చేపట్టాలి: 'పల్లా'

పెదగంట్యాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి హెచ్‌బీ కాలనీలోని అల్లూరి సీతారామరాజు పార్కును జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పార్కుకు అవసరమైన నీటిని తరలించేందుకు రూ.రెండు కోట్ల అంచనా వ్యయంతో పైపులైన్ వేసేందుకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుమారు ఐదున్నర ఎరాల్లో రూ.ఎనిమిది కోట్ల వ్యయంతో జరుగుతున్న పార్కు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. వచ్చే జనవరి నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంచేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులివెంకటరమణా రెడ్డి, నాయకులు బాసెట్టి అప్పారావు, సుదర్శనరావు, ఉగ్రం, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామచంద్రానగర్‌లో ప్రధాన రోడ్డు ఆధునీకరణకు, ఎస్సీకాలనీలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణ పనులకు పల్లా శంకుస్థాపన చేశారు.



'పవర్‌విత్ ఇన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం, జాతీయ మెడికల్ కమిషన్ సభ్యుడు డాక్టర్ సంతోష్‌కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యకర్త రవికుమార్ అయ్యర్, డాక్టర్ సోమరాజు

ప్రపంచ దేశాలు గర్వించదగిన నాయకుడు మోదీ

జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం

విశాఖలో 'పవర్‌విత్ ఇన్' పుస్తకం ఆవిష్కరణ

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలు గర్వించదగిన నాయకుడు భారత్ ప్రధాని నరేంద్రమోదీ అని జాతీయ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు ఆర్.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన రాసిన 'పవర్‌విత్ ఇన్' పుస్తకాన్ని శనివారం ఏయూ వైవీఎస్ ఆడిటోరియంలో గ్లోబల్ ఇల్యూమిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ యాభై ఏళ్ల ప్రజా జీవితంలో భాగస్వాములైపోయారన్నారు. భారత దేశానికి విజ్ఞాన సంపదైన మోదీ గురించి ప్రపంచ దేశాల ప్రజలు తెలుసుకోవడానికి పవర్‌విత్ ఇన్ పుస్తకం రాశానన్నారు. త్వరలోనే పుస్తకాన్ని హిందీలో ముద్రిస్తామని చెప్పారు. జాతీయ మెడికల్ కమిషన్ సభ్యుడు డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి మోదీ నాయకత్వం అవసరమన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యకర్త రవికుమార్ అయ్యర్ మాట్లాడుతూ మోదీ దృఢమైన నాయకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీఎన్ మాధవ్, మేడపాటి రవీంద్ర, డాక్టర్ ఉదయ్, ఏయూ ఫైనాన్స్ అధికారి సూర్యారావు, డాక్టర్ సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటులో భద్రతకే తొలి ప్రాధాన్యం: సీజీఎం శ్రీధర్

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటులో భద్రతకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని సీజీఎం (వర్క్స్) యు.శ్రీధర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ట్రైనింగ్ సెంటర్‌లో శనివారం డిపార్ట్‌మెంట్ భద్రత కమిటీ సభ్యులకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత విషయంలో రాజీ పడవద్దని, భద్రతతోనే ప్లాంట్ ప్రగతి ఆధారపడి ఉందన్నారు. జీరో ప్రమాద రహిత ప్రదేశంగా ఉక్కు కర్మాగారం ఉండాలని ఆకాంక్షించారు. ఒక్క ప్రమాదం వల్ల ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉక్కు జీఎం (సర్వీసెస్) ప్రవీణ్‌కుమార్, గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కేఎస్ఎన్ రావు, కమిటీ సభ్యులు భాస్కర్‌నాయుడు, ఎం.రాము, వై.సాంబశివరావు, మీరా, భారతి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీజీఎం (వర్క్స్) శ్రీధర్

గాజువాకలో బీజేపీ నాయకుల సంబరాలు

గాజువాక, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు గాజువాకలోని కార్యాలయంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉందని, ప్రజా సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, సోంబాబు, బాటా శ్రీను, పైడిరాజు, నాగేశ్వరరావు, రోహిణి, సత్యారావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



కరణంరెడ్డి నరసింగరావుకు కేక్ తినిపిస్తున్న నాయకుడు

మహారాష్ట్రలో బీజేపీ చారిత్రాత్మక విజయం: మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తాను ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించిన అల్గె ప్రాంతంలోని లాతూర్, బీడ్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో వంద శాతం బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో ఇచ్చిన ఈ తీర్పుతో భారతదేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా వాల్‌చంద్ హీరాచంద్ జయంతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ

మల్కాపురం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): షిప్‌యార్డు వ్యవస్థాపకులు వాల్‌చంద్ హీరాచంద్ 142వ జయంతి వేడుకలను షిప్‌యార్డులో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింధియా జంక్షన్, షిప్‌యార్డులో ఉన్న వాల్‌చంద్ హీరాచంద్ విగ్రహాల్‌కు సంస్థ సీఎండీ హేమంత్ ఖత్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి వాల్‌చంద్ హీరాచంద్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. రాబోయే సంవత్సరాలలో మరిన్ని విజయాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు వాల్‌చంద్ హీరాచంద్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాండిచ్చేరిపై చండీగఢ్ విజయం

విశాఖలో సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నీ ప్రారంభం

విశాఖపట్నం-స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నీలో భాగంగా శనివారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో చండీగఢ్ ఐదు వికెట్ల తేడాతో పాండిచ్చేరిపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాండిచ్చేరి నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 183 పరుగులు చేసింది. ఓపెనర్ అజయ్ రొహెరా కేవలం 56 బంతుల్లో 13 బౌండరీలు, 4 సిక్సర్లతో సెంచరీ (105) సాధించాడు. అంకిత్‌శర్మ (24), కృష్ణ (30 నాటౌట్) రాణించారు. చండీగఢ్ బౌలర్లలో సందీప్‌శర్మ, నిషంక్ బిర్ల చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చండీగఢ్ 19.1 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 184 పరుగులతో లక్ష్యాన్ని ఛేదించింది. మిడిల్ ఆర్డర్‌లో శివం బంబ్రి (69), రజన్‌గద్ భవా (61) అర్ధ సెంచరీలు చేయగా, గౌరవ్‌పురి 27 (నాటౌట్) పరుగులతో రాణించి జట్టుకు విజయాన్నందించారు. పాండిచ్చేరిలో గౌరవ్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు.

ఉపాధి పనుల్లో పారదర్శకత ముఖ్యం

పెందుర్తి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీల్లో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఈజీఎస్ కేంద్ర కమిటీ ప్రోగ్రామింగ్ అధికారి కిరణ్‌చాంద్ సూచించారు. పెందుర్తి మండలంలోని ఎస్ఆర్‌పురంలో శనివారం ఉపాధి నిధులతో గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్డు, గోకుల షెడ్ నిర్మాణాలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఉద్యానవన క్షేత్రాన్ని సందర్శించి మొక్కల పెంపకంపై ఆరా తీశారు. ఉపాధి నిధులతో చేపట్టే పనులు పారదర్శకంగా జరగాలన్నారు. సర్పంచ్ దూది విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలిపై దాడి ఘటనలో ముగ్గురి అరెస్టు

గోపాలపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వైద్యురాలిపై జరిగిన దాడి ఘటనలో గోపాలపట్నం పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ సురేశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 15న రాత్రి ఓ రోగి కుటుంబీకులు తన విధులకు ఆటంకం కలిగించడంతో పాటు తనపై దాడి చేసినట్టు వైద్యురాలు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆస్పత్రి సిబ్బందిని, రోగులను విచారించడంతో పాటు సీసీ ఫుటేజీలను పరిశీలించాక దర్యాప్తు చేపట్టి వైద్యురాలిపై దాడి జరిగినట్టు పోలీసులు నిర్ధారించుకున్నారు. ఈ మేరకు దాడికి పాల్పడిన రాంప్రసాద్, ఆదిలక్ష్మి, నాగరాజులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సెల్ ఫోన్ల దొంగ అరెస్టు

గాజువాక, నవంబరు 23: గాజువాక ప్రాంతంలో సెల్ ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని గాజువాక క్రైమ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ నెల 21న గాజువాక అజీమాబాద్ ప్రాంతంలో నడిచి వెళ్తున్న ఓ వ్యక్తి చేతిలో నుంచి బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు సెల్ ఫోన్ లాక్కొనిపోయారు. అదే రోజు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి నుంచి కూడా బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు సెల్ ఫోన్ అపహరించినట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. విచారణ చేపట్టిన పోలీసులు పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన గెడద దుర్గాప్రసాద్‌తో పాటు ఇద్దరు బాలురు ఈ చోరీలకు పాల్పడినట్టు గుర్తించారు. వీరి నుంచి రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేసినట్టు సీఐ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ ఎ.మన్మథరావులు తెలిపారు.

క్రీడారంగ అభివృద్ధికి సలహాలివ్వండి

కలెక్టర్ సూచన

విశాఖపట్నం స్పోర్ట్సు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై కలెక్టర్ ఎంఎన్.హరేంధర్ ప్రసాద్ శనివారం తన ఛాంబర్‌లో ద్రోణాచార్య, అర్జున, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీతులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, డీఎస్‌ఏ, జీవీఎంసీ, శాయ్, రైల్వేస్. పోర్టు క్రీడా ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిపై ప్రణాళికలు రూపొందించడంపై చర్చించారు. అథ్లెటిక్స్ సింథటిక్ ట్రాక్, హాకీకి ఆస్ట్రో టర్ఫ్, ఫుట్‌బాల్ క్రీడా మైదానం నిర్మాణానికి సంబంధించి పలు అంశాలపై క్రీడా సంఘాల ప్రతినిధుల నుంచి సూచనలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ), క్రీడా సంఘాలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమన్వయంగా క్రీడా క్యాలెండర్ రూపొందించాలని ఆదేశించారు. క్రీడలకు సంబంధించిన ప్రతి కార్యక్రమం సమన్వయంతో నిర్వహించి క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంతోపాటు క్రీడాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, జీవీఎంసీ స్పోర్ట్సు డైరక్టర్ రాజు, శాయ్ ప్రతినిధి సత్యనారాయణ, ఒలింపిక్ సంఘం కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, ద్రోణాచార్య అవార్డీ ఐ.వెంకటేశ్వరరావు, అర్జున అవార్డీలు జయరాం, నీలంశెట్టి లక్ష్మి, ధ్యానచంద్ అవార్డీ ఎన్.ఉష, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వుడ్ పాలిష్ తాగి వ్యక్తి మృతి

సీతంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి ఉన్న ఒక వ్యక్తి ఇంటిలో ఉన్న వుడ్ పాలిష్ తాగి అనారోగ్యం పాలై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముస్లింతాటిచెట్లపాలేనికి చెందిన షేక్ చోటు (43) తన కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. షేక్ చోటు కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. చాలా కాలంగా మద్యానికి బానిసయ్యాడు. అయితే ఈ క్రమంలో శుక్రవారం మద్యం తాగి వచ్చిన షేక్ చోటు ఇంటిలో ఉన్న వుడ్ పాలిష్‌ను కూడా తాగేశాడు. గుర్తించిన ఆయన భార్య ఆసుపత్రికి వెళదామని చెప్పగా, తనకేమీ కాదని కసిరి పడుకున్నాడు. ఆ సమయంలో వాంతులు, మల,మూత్రవిసర్జన కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. షేక్‌చోటు మృతి చెందినట్లు ఆసుపత్రిలో వైద్యులు తెలిపారు. ఆసుపత్రి వర్గాలు, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో హెచ్‌సి లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

అట్రాసిటీ కేసులపై ప్రజల్లో చైతన్యం పెరగాలి

నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి ప్రజల్లో చైతన్యం పెరిగినప్పుడే ఆయా వర్గాలకు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు లభిస్తాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) ఆధ్వ ర్యంలో బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'ఎస్సీ, ఎస్టీల ఆర్థిక స్వావలంబన, అట్రా సిటీ కేసుల నియంత్రణ' అనే అంశం పై సీఐడీ ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టాలు, హక్కులపై అవగాహన కలిగివుంటే స్వీయ రక్షణ సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీల భద్రత, సామాజిక అభ్యు న్నతి కోసం రూపొందించిన అట్రాసిటీ చట్టాన్ని తాము పటిష్టంగా అమ లు చేస్తున్నామన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆధారా లను పరిశీలించి కేసు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లోపే చార్జి షీట్ దాఖలు చేస్తున్నామని పేర్కొ న్నారు. అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని చేపట్టిన ద్రౌపది ముర్ము ను స్ఫూర్తిగా తీసుకుని అందరూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సీపీ పిలుపునిచ్చారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కంచరాన రామారావు మాట్లాడుతూ గత పదేళ్లలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సంఖ్య తగ్గు ముఖం పట్ట డం శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలో ఒకప్పుడు ఏడాదికి 200 కేసులు నమోదైతే ఇప్పుడు 135కి తగ్గాయని, భవిష్యత్తులో సున్నా కు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏయూ లా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రకళ మాట్లాడు తూ వర్గాల మధ్య ఆధిపత్యం, తగాదాలు లేని సమాజ నిర్మాణానికి న్యాయ కళాశాల విద్యార్థులే కీలకమని అభిప్రాయపడ్డారు. మానవ హక్కులు, చట్టాలు, శిక్షల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత విద్యార్థులతో పాటు ఎన్‌జీవోలు, పోలీస్, న్యాయశాఖ అధికారులు, ప్రభుత్వాలపై కూడా ఉందన్నా రు. కార్యక్రమంలో సీఐడీ ప్రాం తీయ దర్యాప్తు అధికారి ప్రేమ్ కాజల్, ఏయూ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎంవీఆర్ రాజు, క్రైమ్ ఏడీసీపీ ఎం.మోహనరావు, సీఐడీ డీఎస్పీ కుమారస్వామి, సీఐలు బుచ్చిరాజు, బాబ్జీ, నరసింహారావు, హరిబాబు, నాగేశ్వరరావు, ఏయూ లా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

షిప్‌యార్డుకు రెండు అ వార్డులు


అవార్డు అందుకుంటున్న హెచ్‌ఎస్‌ఎల్ అధికారులు

మల్కాపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): హిందుస్థాన్ షిప్‌యార్డుకు నేషనల్ లెవెల్ క్వాలిటీ సర్కిల్స్ (క్యూసీసీ) కాంపిటీషన్‌లో రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. లీడ్ విత్ క్వాలిటీ అనే థీమ్‌తో ఈ నెల 21, 22 తేదీలలో మైసూరులో పోటీలు జరిగాయి. షిప్‌బిల్డింగ్‌లో అవకతవకలను తగ్గించడానికి ఒక విన్నూత పరిష్కారం కోసం హెచ్‌ఎస్‌ఎల్ స్పార్క్ టీమ్ బంగారు పతకాన్ని సాధించింది. డెక్-లెవిల్ డిస్టార్షన్‌లలో 52 శాతం తగ్గింపు, 51 శాతం సామర్థ్యం మెరుగుపడింది. హెచ్‌ఎస్‌ఎల్ అచీవర్స్ టీమ్ వెండి పతకం సాధించింది. యాక్టివ్ హెవ్ కాంపెన్సేషన్ (ఎహెచ్‌సీ) వ్యవస్థను వినూత్నంగా ఇన్‌స్టాల్ చేయడం, ఖచ్చితమైన అమరికను నిర్ధారించడం, బహుళ రీవర్క్‌లను నివారించడం జరిగింది.

నగరంలో వైభవ్ విశేష జ్యువెలరీ కలెక్షన్ ప్రదర్శన


ప్రదర్శన ప్రారంభిస్తున్న ప్రతినిధులు

సీతంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వెల్‌కమ్ హోటల్ డీవీ గ్రాండ్ బే లార్డ్స్ హాల్‌లో వైభవ్ జ్యువెలర్స్ వైభవ్ విశేష జ్యువెలరీ కలెక్షన్, విశేష ప్రైవేట్ ప్రదర్శన, అమ్మకాల కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా ఎ.అలేఖ్య, కె.స్నేహ, వైభవ్ జ్యువెలర్స్ సీఎండీ భారత మల్లిక రత్నకుమారి గ్రంధి, వైభవ్ జ్యూయలర్స్ డైరెక్టర్ కీర్తన గ్రంధిలు విచ్చేశారు. ఈ ప్రదర్శన ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో రూ.5 లక్షలలోపు ఇన్‌స్పైర్డ్, హ్యాండ్ క్రాఫ్టెడ్, క్యూరేటెడ్ డిజైనర్ డైమాండ్ ఆభరణాలు, పేస్టెల్ అక్వా కలెక్షన్, విక్టోరియన్, గోల్డ్, ఏంటిక్, ఫ్యూజన్, సిజెడ్ డైమండ్ అభరణాల క్యూరేటెడ్ కలెక్షన్‌ను, మునుపెన్నడూ చూడని శ్రేణిని ప్రదర్శనలో ఉంచామన్నారు. వినియోగదారులు ఈ ప్రదర్శనను వీక్షించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైభవ్ సంస్థ చైర్‌పర్సన్ గ్రంధి మల్లికా మనోజ్ కోరారు.

26న ఉమ్మడి విశాఖ జిల్లా విలువిద్య జట్టు ఎంపిక పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్సు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి సీనియర్ పురుషులు, మహిళల విలువిద్య చాంపియన్‌షిప్ కమ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈ నెల 26న పరవాడలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్టు జిల్లా విలువిద్య సంఘం ప్రధాన కార్యదర్శి నిశాంత్ తెలిపారు. ఈ టోర్నీలో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి విలువిద్యకారులు పాల్గొనవచ్చునని, ఆసక్తిగల వారు 26న ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు. ఈ టోర్నీలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఉమ్మడి విశాఖ జిల్లా జట్టుకు ఎంపికై డిసెంబరు 3 నుంచి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ (80740 44707) లో సంప్రదించాలన్నారు.

రాడ్ బెండర్ ఆత్మహత్య

మల్కాపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని ఏకేసీ కాలనీలో ఓ యువకుడు శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాడ్ బెండర్‌గా పని చేస్తున్న కె.సంపత్‌కుమార్ (34) అనే వ్యక్తి వితంతువైన చంపబత్రాతో సహజీవనం చేస్తున్నాడు. రెండు రోజుల క్రితమే వారు ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అయితే అప్పటికే వారిరువురి మధ్య ఉన్న గొడవలు ముదరడంతో మనస్తాపానికి గురైన సంపత్‌కుమార్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దూలానికి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా బయటకు వెళ్లి వచ్చిన బత్రా ఉరి వేసుకుని ఉన్న సంపత్‌ను చూసి చుట్టుపక్కల వారికి తెలిపింది. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

27 నుంచి ఓపెన్ చెస్ టోర్నీ

విశాఖపట్నం స్పోర్ట్సు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): శ్రీ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి డిసెంబరు 1 వరకు ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నీ నిర్వహించనున్నామని నిర్వాహకులు డాక్టర్ ఆర్.బాబూరావు తెలిపారు. ఎంవీపీలోని జీవీఎంసీ ఎస్‌3 స్పోర్ట్సు కాంప్లెక్సు వేదికగా జరిగే ఈ టోర్నీలో విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 26వ తేదీ లోపు ఫోన్: 9989971232, 9849371760 నందు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

శబరిమలైకు తొలి బస్సు ప్రారంభం

ద్వారకాబస్‌స్టేషన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విశాఖ నుంచి శబరిమలైకు శనివారం తొలి బస్సు ప్రారంభమైంది. మధురవాడ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ సర్వీసును డిపో ఆవరణలో డీఎం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ బస్సు భీమిలి నుంచి శబరిమలైకు వెళ్తుందన్నారు. ఏడు రోజుల ప్యాకేజీతో దీనిని నడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపో అధికారులు పాల్గొన్నారు.